**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :121 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, సోమవారం.24.03.2025 పేజీలు :8, వెల : రూ.4

## పి 4 లాంచింగ్ వేదికగా అక్కడే – శరవేగంగా సాగుతున్న పనులు

అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్న పీ4 కార్యక్రమానికి రాజధాని అమరావతి వేదిక కానుంది. తెలుగు నూతన సంవత్సరాది ఉగాది రోజు సాయంత్రం ఈ విధానాన్ని ప్రారంభించేందుకు భారీ ఎత్తున సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే దీని లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఈ విధానం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అమరావతిలోని సచివాలయం ఒకటో బ్లాక్ వెనుక ఎన్9 రహదారికి పశ్చిమాన వేదికను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది పేదల చొప్పున దాదాపు 10,000ల మంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అందుకు తగ్గట్లు 50 ఎకరాల విస్తీర్ణంలో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడ కంప తొలగింపు పనులను శనివారం సాయంత్రం ప్రారంభించారు. గుంటూరు జిల్లా యంత్రాంగం, సీఆర్డీఏ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

అట్టడుగున ఉన్న పేదల సాధికారతకు ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని రూపొందించింది. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది, అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకోవడం సహా సాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనే ఈ పథకం ఉద్దేశం. మొదట ఎంపిక చేసిన 4 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేయనుంది. ఇందులో 5869 కుటుంబాలు ఉండనున్నాయి.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలు ఇందుకోసం అర్హులని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అదేవిధంగా పీ4 పాలసీపై ప్రజల నుంచి ప్రభుత్వం సలహాలు సేకరిస్తోంది. స్వర్ణాంధ్ర-2047 సాకారంలో భాగంగా



www.swarnandhra.ap.gov.in/p4 వెబ్‌సైట్‌తో పాటు ఓ క్యూఆర్ కోడ్‌ను సైతం సర్కార్ అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు తమ అభిప్రాయాలను ఈ కోడ్ స్కాన్ చేయటం ద్వారా కానీ, వెబ్‌సైట్ ద్వారా కానీ పొందుపరుస్తున్నారు.

తొలుత లాగిన్ అవగానే ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి నినాదంతో పేదరిక నిర్మూలన-పీ4 విధానంపై అభిప్రాయ సేకరణ పత్రం వస్తుంది. అనంతరం కిందకు వెళ్లగానే పేదరిక నిర్మూలనకు ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా 11 ప్రశ్నలు ఇచ్చి చివరగా తమ సలహాలు ఇవ్వాలి. వీటన్నింటినీ పూరించి పత్రాన్ని సమర్పించగా అందుకు ఆయా అభిప్రాయాలు తెలిపిన వారికి వారి పేర్లతో జీరో పావర్టీ- పీ4 అనే ప్రశంసా పత్రం వస్తుంది.

## పోలవరానికి సీఎం చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్‌ను మరోసారి సందర్శించనున్నారు. మార్చి 27వ తేదీ ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో సీఎం చంద్రబాబు పోలవరం చేరుకుంటారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు ఆయన ప్రాజెక్ట్ సైట్‌కు చేరుకుంటారు. అనంతరం పోలవరం ప్రాజెక్ట్‌ను పరిశీలించి.. ప్రాజెక్ట్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3.00 గంటలకు ఆయన పోలవరం ప్రాజెక్ట్ సైటును సందర్శించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటకు విజయవాడకు సీఎం చంద్రబాబు తిరుగు ప్రయాణం కానున్నారు. ఇక అదే రోజు.. అంటే గురువారం సాయంత్రం ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. ఆ తర్వాత ఉండవల్లిలోని తన నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకొనున్నారు.

కూటమి ప్రభుత్వం కోలువు తిరిన తర్వాత.. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సైతం ఇతోధికంగా సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ పురోగతిపై జలవనరుల శాఖ ఉ



న్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు.

ఇక 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం సైతం ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులను సమీక్ష నిర్వహించేది. దీంతో సోమవారాన్ని పోలవారంగా నాటి ప్రభుత్వం పరిగణించేది. ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత వరకు వచ్చిందంటే.. చెప్పే నాథుడే లేకుండా పోయారు. ఆ ప్రభుత్వ హయాంలో పని చేసిన ఇద్దరు జలవనరుల శాఖ మంత్రులు అనిల్ కుమార్ యాదవ్, అంబటి రాంబాబులు మాటలకే పరిమితమైన సంగతి అందరికి తెలిసిందే. 2024 మే, జూన్ మాసంలో జరిగిన ఎన్నికల్లో కూటమికి రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రాజధాని అమరావతి, పోలవరంప్రాజెక్ట్ పనుల వేగం పుంజుకున్నాయి.

## ఉచిత విద్యుత్‌కు లైన్ క్లియర్ – జిల్లాల వారిగా చేనేత కుటుంబాల లెక్కలపై అధికారుల దృష్టి

అమరావతి, పలనాడు జ్యోతి : అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు సంక్షేమ పాలన అందిస్తూ మంచి ప్రభుత్వంగా గుర్తింపు తెచ్చుకున్న కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు చేయూత అందించేలా కీలక నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్సీపీ పాలనలో కుంటుపడిన చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం ఊతం అందిస్తోంది. ఎన్నికల హామీ మేరకు నేతన్నల సంక్షేమం, చేనేత పరిశ్రమ ప్రగతిపై దృష్టి సారిస్తూ ఉచిత విద్యుత్ అమలు నిర్ణయం తీసుకుంది. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించడంపై నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఉచిత విద్యుత్ నిర్ణయంపై నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేత కార్మికులకు చేయూత అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఇటీవల ఆమోదముద్ర వేసింది. మగ్గాలున్న కార్మికుల ఇళ్లకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందనుంది. ఈ నిర్ణయంతో వేలాది చేనేత కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గుతుందని చేనేత కార్మికులు చెబున్నారు.

జీఎస్టీ భారం లేకుండా చర్యలు: ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2019లో చేసిన సర్వే ఆధారంగా చేనేత కుటుంబాల లెక్కలున్నాయి. ఈ నెల 25 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేసి అర్హులైన చేనేతలకు విద్యుత్ రాయితీ అందించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో చాలా వరకు చేనేత కార్మికులు సొంత మగ్గాలపై కంటే సోసైటీలోనే పనిచేస్తున్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని బకాయిలను వెంటనే చెల్లించి చేనేత రంగం పుంజుకోవడానికి సహకారం అందించాలని, జీఎస్టీ భారం లేకుండా చర్యలు తీసుకోవాలని నేతన్నలు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. చేనేత రంగాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని కార్మిక సంఘాల నేతలు అభినందిస్తున్నారు.



7,555 మంది చేనేత కార్మికులు: ఉమ్మడి జిల్లాలో సుమారు 7,555 మంది చేనేత కార్మికులున్నారు. వీరితోపాటు అనుబంధంగా మరో పదివేలమంది కార్మికులు పని చేస్తున్నట్లు అంచనా. ఒక్క మంగళగిరిలోనే 3,020 మంది చేనేత అనుబంధ ఉపాధి కార్మికులు ఉన్నారు. వీరిలో సొంత మగ్గాలు ఉన్న కార్మికులకు విద్యుత్ రాయితీ అందనుంది. ఫిరంగిపురం, పొన్నూరు, కొత్తరెడ్డిపాలెం, తెనాలి, భట్టిప్రోలు, రేపల్లె, బాపట్ల, ఈపూరు, నరసరావుపేట, మాచవరం, సత్తెనపల్లి, అమరావతి, పెదకూరపాడు, అచ్చంపేట, చిలకలూరిపేట, నాదెండ్ల, మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల ప్రాంతాల్లోనూ చేనేత కుటుంబాలున్నాయి. వీరిలో కొంతమంది సోసైటీల తరఫున పనిచేస్తున్నారు. మరికొంతమంది ఇళ్లల్లో మగ్గాలు పెట్టుకుని వస్త్రాలు నేస్తున్నారు. వీరందరికీ విద్యుత్తు రాయితీ ప్రయోజనాలు దక్కనున్నాయి.

## స్వాతంత్ర్య సమర వీరులకు సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి, పలనాడు జ్యోతి : భారతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 ఏళ్ల వయసులోనే వీరోచిత పోరాటలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్ లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివాస్ సందర్భంగా ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారి సంస్మృతికి నివాళులర్పిద్దామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

అమర వీరులకు ప్రధాని మోదీ నివాళి.

భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు. వాళ్ల పేర్లు వింటే చాలు ప్రతి భారతీయుడి గుండె గర్వంతో నిండిపోతుంది. ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే అర్పించారు. అలాంటి త్యాగమూర్తులను ఈ రోజు మన దేశం స్మరించుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వేచ్ఛ, న్యాయం కోసం వారు నిర్భయంగా చేసిన కృషి మనందరికీ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఆ అమరవీరుల చరిత్రను మననం చేసుకుంటూ వారికి ప్రధాని మోదీ ఘనంగా నివాళులర్పించారు.

భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు..




ఈ ముగ్గురూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత కోసం పోరాడిన మహావీరులు. వీరి పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుంది. అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడే. 23 మార్చి, 1931న అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరితీసింది. 17, డిసెంబర్ 1928న బ్రిటన్ అధికారి శాండర్స్‌ను హత్య చేయడం, పార్లమెంట్‌లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురినీ ఉరితీశారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్)గా జరుపుకుంటారు.

భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు లక్షలాది మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉంది. ఎంతో మంది వీరులు నిస్సంకోచంగా, తృణప్రాయంగా భరతమాత కోసం ప్రాణాలను అర్పించారు. అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారు. వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించింది. వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడూ కథం తొక్కాడు. లక్షలు, కోట్లుగా రోడ్లపైకి వచ్చి ఆందోళకు దిగారు. ఎట్టకేలకు బ్రిటీష్ సామ్రాజ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పించారు. భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల బలిదానం దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసింది. భారత్ విముక్తికి బాటలు వేసింది. దీంతో ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజున వారి త్యాగాలను స్మరించుకుంటారు.

## ఐపీఎల్ సీజన్ పై కాయ్ రాజా కాయ్ గ్యాంగ్లు – రంగంలోకి పోలీసులు

అమరావతి, పలనాడు జ్యోతి : ఐపీఎల్ సీజన్ షురూ అయిన నేపథ్యంలో బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలు పెరుగుతున్నాయి. వీరి ఉచ్చులో చిక్కుకొని ఎంతో మంది పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి,ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులెందరో. బెట్టింగ్‌ల కోసం బ్యాంకుల్లో బంగారాన్ని సైతం కుదువపెట్టేవారు కొందరైతే, లోన్ యాప్‌లు, ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు కాసే వారు మరికొందరు. ఈజీ మనీకోసం అత్యాశతో బెట్టింగ్ ముఠా వలలో ప్రధానంగా యువత, ఆటోడ్రైవర్లు, భవన కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారులు చిక్కుకుంటున్నారు.

బెట్టింగ్‌లో రూ.178 కోట్ల లావాదేవీలు: బెట్టింగ్‌లో లక్కు ఎవరికో ఒకరికే అన్న సంగతి తెలిసే బెట్టింగులకు పాల్పడుతున్నారు. ఇందులో ఓడిపోవడంతో అప్పులు తీర్చలేక ఏకంగా ప్రాణాలు తీసుకుంటున్న ఉదంతాలు నిత్యకృత్యం అయ్యాయి. ఏపీలో ఎక్కువగా విశాఖలో ఈ బెట్టింగ్ ముఠాలకు సంబంధించి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. ఈ తరుణంలో ఈ ఏడాది జనవరిలో బెట్టింగ్ గ్యాంగుల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. పెదవాల్తేరులోని అపార్ట్‌మెంట్‌లో ఒక బుకీ పట్టుబడగా పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి దాదాపు 80 బ్యాంకు ఖాతాల్లోని రూ.45 లక్షలను సీజ్ చేశారు. నిందితులు బెట్టింగ్‌లను నిర్వహించి రూ.178 కోట్ల మేర లావాదేవీలు జరిపినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనలో ప్రధాన నిందితులతో సహా ఒక్కొక్కరిని అరెస్టు చేసే పనిలో పోలీసులు ఉన్నారు. ప్రస్తుతానికి అరెస్టు అయిన నిందితుల సంఖ్య 13కి చేరింది.

అరెస్టు అయిన వారిలో ప్రధాన నిందితులు ఎక్కువగా రాజకీయ నేపథ్యం ఉంటోంది. దీంతో వారు ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉండటం గమనార్హం. అంతే కాకుండా మొన్నటి వరకు వైఎస్సార్సీపీలో ఉండి, ఇటీవల కూటమి నేతల చెంత చేరారు. వీరి వద్ద ఉన్న పాత కాంటాక్టులతో పక్కా ప్రణాళిక వేసుకుని ఐపీఎల్ బెట్టింగ్‌లకు దిగుతున్నట్లు సమాచారం. డిజిటల్ లావాదేవీలు కాకుండా నగదు డిపాజిట్లు చేయించుకుని ఒక ఫోన్ నంబరు ఇస్తారు. ఆ నంబర్‌కు ఫోన్ చేస్తే పాతవారైతేనే బెట్టింగ్ కలుపుతారు. బుకీలకు తెలియని లేదా కొత్త నెంబర్లు నుంచి




ఫోన్లు వస్తే ఆ నెంబర్లను స్విచాఫ్ చేస్తారు.

ఫిర్యాదు చేయాల్సిందిగా సీపీ సూచన: నగర శివారులోని పలు కాలనీల్లో అపార్ట్‌మెంట్లు అద్దెకు తీసుకుని నిందితులు బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. బుకీల కదలికలు, బెట్టింగ్‌లపై పక్కా సమాచారం ఉన్నా కొందరు పోలీసు సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదని సమాచారం. ఇటీవల పట్టుబడిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని రుజువు కావడంతో స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్‌పై సస్పెండ్ వేటు వేశారు. ఇలా కొందరు దాడులకు వస్తే సమాచారం ఇస్తాం అని బెట్టింగ్ ముఠాలతో జత కట్టినట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల మోసపోయినవారు ఫిర్యాదు చేస్తే నిందితులను అరెస్టు చేస్తామని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.

## ఆయనకు నాపై చాలా కోపం.. ఎందుకో తెలియదు

అమరావతి, పలనాడు జ్యోతి : కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని ఆరోపించారు. రెడ్‌బుక్‌లో తనను టార్గెట్ చేశారన్నారు.అందులో భాగంగానే తనపై అక్రమ కేసు పెట్టారని విమర్శించారు. తనపై ఫిర్యాదు చేసిన వారిని తానెప్పుడూ చూడలేదని చెప్పారు. తనపై ఏసీబీ కేసు నమోదు చేయడంతో.. ఆదివారం గుంటూరులో మాజీ మంత్రి విడదల రజినీ స్పందించారు. ఆ క్రమంలో ఆమె మాట్లాడుతూ.. తానంటే నరసరావుపేట ఎంపీ ఎల్ శ్రీకృష్ణదేవరాయులకు చాలా కోపమని తెలిపారు. అది ఎందుకో తెలియదన్నారు. ఆ ఎంపీ ఆదేశాలతోనే తనపై కేసు పెట్టారని వివరించారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్‌బుక్ పాలనలో భాగంగానే తనపై ఈ అక్రమ కేసు పెట్టారన్నారు. తనపై కేసు పెట్టిన వారు టీడీపీకి చెందిన వారేనని విడదల రజిని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయకపోయినా.. తనన ఇబ్బంది పెడుతున్నారన్నారు వైసీపీలో ఉన్నప్పటి నుంచి శ్రీకృష్ణదేవరాయకులకు తనపై కక్ష ఉందని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారని తెలిపారు. ఒక మహిళా ఎమ్మెల్యే కాల్ డేటా అడిగారని చెప్పారు. తనపై విజిలెన్స్ విచారణ చేయడానికి తానేం తప్పు చేశానని కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజినీ ప్రశ్నించారు.




2019 ఎన్నికలకు కొద్ది రోజుల ముందు విడదల రజిని వైసీపీలో చేరారు. అనంతరం చిలకలూరిపేట నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి.. గెలిచారు. అనంతరం వైఎస్ జగన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు.

చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని.. ఆయన లోక్‌సభ పరిధిలోకి వస్తుంది. కానీ ఎమ్మెల్యేగా, మంత్రిగా విడదల రజినీ ఏ రోజు.. లోక్ సభ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులను పట్టించుకోలేదు. సరికదా.. పల్నాడు జిల్లాలో విడదల రజిని వర్గం ఒకటి హల్ చల్ చేసేదనే ఓ చర్చ సైతం గతంలో సాగింది. సదరు వర్గం.. జిల్లాలో ఎవరినైనా ఐ డొంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరించేది. (మిగతా 2లో)

## రుషికొండకు బ్లూ ఫ్లాగ్ హోదా పునరుద్ధరణ- మంత్రి కందుల దుర్గేశ్ స్పందన

విశాఖ : విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూ ఫ్లాగ్ హోదాను తిరిగి పునరుద్ధరించారు. దీనిపై ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేశ్ స్పందించారు. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. బ్లూ ఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కషి చేసిన అధికారులకు అభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వివరించారు. మరి కొన్ని బీచ్‌లకు కూడా బ్లూ ఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
సోమవారం.24.03.2025

# ఇందిరమ్మ రాజ్యంలో రైతన్న గుండెల్లో గునపం పోటు : కేటీఆర్



హైదరాబాద్, పలనాడు జ్యోతి : ఒకటా రెండా అన్నీ అబద్ధాలే! అక్షరాల 420 అబద్ధపు హామీలు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అర్హులందరికీ రుణమాఫీ చేశామని, ఇగ ఇచ్చేది లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అసెంబ్లీలో చేసిన ప్రకటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రైతులకు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ సర్కార్.. ఎక్కని గుడి లేదు.. మొక్కని దేవుడు లేదు. చేయని శపథం లేదు.. ఆడని అబద్ధం లేదు. ఒకటా రెండా.. అక్షరాల 420 అబద్ధపు హామీలు ఇచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. వరంగల్ డిక్లరేషన్ కు తూట్లు పొడిచిన కాంగ్రెస్‌శాసన సభ సాక్షిగా తెలంగాణ రైతన్న గుండెలపై ఇందిరమ్మ రాజ్యం గునపం దింపిందని కేటీఆర్ పేర్కొన్నారు. చట్టసభల సాక్షిగా వరంగల్ డిక్లరేషన్‌కు కపట కాంగ్రెస్ తూట్లు పొడిచిందని నిప్పులు చెరిగారు. అధికారం కోసం అందరికీ రుణమాఫీ, అధికారం దక్కాక కొందరికే రుణమాఫీ అన్నట్టు ఉందని పేర్కొన్నారు. పెట్టెలో ఓట్లు పడ్డాయ్.. జేబులో నోట్లు పడ్డాయ్.. ఢిల్లీకి మూటలు ముట్టాయ్ ఇక ఇచ్చిన వాగ్దానాలు ఉంటే ఎంత గంగలో కలిస్తే ఎంత అన్నట్లుంది కాంగ్రెస్ యవ్వారం అని కేటీఆర్ విమర్శించారు. ఒక కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీరూ. 2 లక్షల వరకు కుటుంబంతో సంబంధం లేకుండా రుణమాఫీ అని ప్రకటించారని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు ఒక కుటుంబంలో ఒక్కరికే రుణమాఫీ అని చెబుతున్నారన్నారు. నాడు రూ. రెండు లక్షలు దాటినా రుణమాఫీ అన్నారని, ఇప్పుడేమో రూ. 2 లక్షల పైబడితే మాఫీ లేదంటున్నారని మండిపడ్డారు. నాడు ఓట్ల కోసం హామీలు .. నేడు ఎగవేత కోసం కొర్రీలు. మిస్టర్ రాహుల్, మాఫీమాంగో తెలంగాణసే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలు - కిటకిటలాడుతున్న శ్రీశైలం




శ్రీశైలం,పలనాడు జ్యోతి : శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం వారాంతపు సెలవు కావటం, ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీగిరులు శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయం వద్ద క్యూ కాంప్లెక్సు నిండిపోయాయి. ఐదు రోజులు స్పర్శ దర్శనాలు రద్దు : శ్రీశైల క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈనెల 27 నుంచి 31 వరకు శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు స్పర్శ దర్శనాలు నిలిపివేయనున్నారు. స్పర్శ దర్శనాలు చేసుకోవాలనుకునే భక్తులు వారం రోజుల ముందు నుంచే శ్రీశైలానికి క్యూ కట్టారు. ఓ వైపు వారాంతాల్లో వచ్చే భక్తులు, మరోవైపు స్పర్శ దర్శనార్థం వచ్చే భక్తులతో శ్రీగిరులు కిక్కిరిసిపోయాయి.

పాతాళగంగలో పుణ్యస్నానాలు : ఏటా ఉగాది బ్రహ్మోత్సవాల్లో కన్నడ భక్తులే అధిక సంఖ్యలో పాల్గొంటారు. కర్నాటక నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా నల్లమల అటవీ ప్రాంతం గుండా కాలి నడకన శ్రీశైలం చేరుకుంటారు. భక్తి శ్రద్ధలతో పాదయాత్ర చేస్తారు. వీరి పాదయాత్ర వారం రోజుల ముందు నుంచే ప్రారంభమైంది. కాలి నడక భక్తుల కోసం కైలాసద్వారం - భీముని కొలను మార్గంలో 6 చోట్ల మంచి నీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి దర్శనాల కోసం బారులు తీరారు.

కిలోమీటర్ల మేర వాహనాలు : దోర్నాల, తెలంగాణ వైపు నుంచి వందల సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. శ్రీశైలం ముఖద్వారం నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. భక్తుల తాకిడి ఎక్కువ కావడం వల్లే ట్రాఫిక్ సమస్య తలెత్తినట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ లో చిక్కుకున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు, క్యూ కాంప్లెక్స్ లు నిండిపోయాయి. అధికారులు అల్పాహారం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు. మల్లన్న దర్శనానికి 5 గంటలకు పైగా సమయం పడుతుందని వెల్లడించారు.

# సంభాల్ హింసాకాండలో కీలక మలుపు.. జామా మసీదు చీఫ్ అరెస్టు



లక్నో,పలనాడు జ్యోతి : ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ లో గత ఏడాది నవంబర్ 24న జరిగిన హింసాకాండ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రమేయం ఉన్నట్టుగా భావిస్తున్న షాహి జామా మసీదు కమిటీ అధ్యక్షుడు జాఫర్ అలి ని పోలీసులు ఆదివారంనాడు అరెస్టు చేశారు. స్థానిక పోలీసులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక విచారణ బృందం ఇంతకుముందు కూడా ఆయన సాక్ష్యాన్ని నమోదు చేసేందుకు కస్టడీలోకి తీసుకుందని అధికారులు తెలిపారు. అయితే, మార్చి 24న త్రిసభ్య జ్యుడిషియల్ కమిటీ ముందు వాంగ్మూలం ఇవ్వకుండా అడ్డుకునేందుకే జాఫర్ అలీని అరెస్టు చేసినట్టు ఆయన సోదరుడు తాహిర్ అలీ ఆరోపించారు. హింసాకాండ ఘటనలో జాఫర్ అలీని అరెస్టు చేసినట్టు సంభాల్ పోలీసు సూపరింటెండెంట్ ధ్రువీకరించారు. అయితే మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. మొఘులుల కాలం నాటి మసీదు రీసర్వే సందర్భంగా గత నవంబర్ 24న హింసాకాండ చెలరేగింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించడంతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నలుగురు సభ్యులతో కూడిన జ్యుడిషియల్ ప్యానల్‌ను విచారణకు నియమించింది. కాగా, సోమవారంనాడు జ్యుడిషియల్ ప్యానల్ ముందు జఫర్ అలి హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సి ఉందని, అలా జరక్కుండా చేసేందుకు ఉద్దేశపూర్వకంగానే ఆయనను ముందస్తుగా అరెస్టు చేశారని తాహిర్ అలీ ఆరోపించారు. ఉదయం 11.15 గంటలకు విచారణ అధికారి తమ ఇంటికి వచ్చారని, సర్కిల్ అధికారి కులదీప్ సింగ్ మాట్లాడాలనుకుంటున్నారని తమతో చెప్పారని అన్నారు. సర్కిల్ ఆఫీసర్ గత రాత్రి కూడా తమతో మాట్లాడారని, కమిషన్ విచారణ సోమవారం ఉండనగా ఉద్దేశపూర్వకంగానే జాఫర్ అలీని అరెస్టు చేసి జైలుకు పంపారని వివరించారు. హింసాకాండలో చనిపోయిన వారంతా పోలీసు బుల్లెట్లకే చనిపోయినట్టు జాఫర్ ఇప్పటికే మీడియా ముందు చెప్పారని, ఆ మాటను ఆయన ఉపసంహరించుకునే ప్రసక్తే లేదని తాహిర్ అలీ తెలిపారు. జాఫర్‌ను కస్టడీలోకి తీసుకునేటప్పుడు ఆయన ఏమైనా చెప్పారా అని మీడియా ప్రశ్నించగా, తాను సత్యమే చెబుతానని, అందుకోసం జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తన సోదరుడు చెప్పినట్టు తాహిర్ అలీ సమాధానమిచ్చారు.

# గుడ్ న్యూస్..ఎగుమతి సుంకం రద్దు, తగ్గనున్న ఉల్లి ధరలు..



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : దేశంలో మధ్య తరగతి ప్రజలకు గుడ్ న్యూస్. త్వరలో ఉల్లి ధరలు మరింత తగ్గనున్నాయి. ఎందుకంటే ఉల్లి ధరలను అదుపులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1, 2025 నుంచి ఉల్లిపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటించారు. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు శనివారం సాయంత్రం ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని "సున్నా"కి తగ్గించడంతో ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

గత నిర్ణయాలు

2023 డిసెంబర్‌లో దేశంలో ఉల్లి ధరలు సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతిని పూర్తిగా నిషేధించింది. దీంతో, దేశీయ మార్కెట్లో ఉల్లి ధరలు మరింత పెరిగాయి. అయితే, 2024 మే నెలలో, కేంద్ర ప్రభుత్వం పునఃప్రారంభించిన ఎగుమతులను నియంత్రించినప్పటికీ, కనీస ఎగుమతి ధరను పెంచారు. ఆ క్రమంలో 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించారు. తర్వాత, 2024 సెప్టెంబర్ నెలలో, కనీస ఎగుమతి ధరను రద్దు చేస్తూ, 20 శాతం ఎగుమతి సుంకం విధించారు. ఈ నిర్ణయం, దేశంలో ఉల్లి ధరలను తగ్గించేందుకు, దేశీయ మార్కెట్లో సరఫరా పెరిగే అవకాశాన్ని కల్పించింది.

ఉల్లి ఎగుమతి

అయినప్పటికీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 17.17 లక్షల టన్నుల ఉల్లిని విదేశాలకు ఎగుమతి చేశారు. మరోవైపు 2024-25 ఆర్థిక సంవత్సరంలో (మార్చి 18 వరకు) 11.65 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి చేశారు. ప్రస్తుతానికి దేశీయ మార్కెట్‌లో ఉల్లి ధరలు గత సంవత్సరాల ఇదే కాలం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, అఖిల భారత సగటు మోడల్ ధరలు 39 శాతం తగ్గినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో, గత ఒక నెలలో అఖిల భారత సగటు రిటైల్ ధరలు 10 శాతం తగ్గినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

ఉల్లి మార్కెట్ మార్పులు

ప్రభుత్వం నిర్ణయాల వల్ల, ఉల్లి మార్కెట్లో అనేక మార్పులు వచ్చాయి. 2024 సెప్టెంబర్ నుంచి నెల వారీ ఉల్లి ఎగుమతి పరిమాణం 72,000 టన్నుల నుంచి జనవరి 2025 నాటికి 1.85 లక్షల టన్నులకు పెరిగింది. ఈ ఎగుమతి వృద్ధి, ఉల్లి సరఫరాలో ఒక కీలక మార్పును సూచిస్తుంది. రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడం, వినియోగదారులకు ధరలు అదుపులో ఉంచడం వంటివి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా మారుతున్నాయి.

రానున్న రోజుల్లో

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, రైతుల పట్ల సానుకూల దృక్కోణాన్ని ప్రతిబింబిస్తుంది. రైతులకు లాభదాయకమైన ధరలతోపాటు, వినియోగదారులకు కూడా ఉల్లి రేట్లు అదుపులో ఉంటాయి. రబీ పంటలు బాగా పండిన క్రమంలో ఈ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. ముఖ్యంగా రిటైల్ ధరలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువ ఉల్లిని కొనుగోలు చేసే అవకాశం ఉంది ఇది మార్కెట్లో సరైన సరఫరా గమనాన్ని నెలకొల్పి, ప్రతి స్థాయిలోనూ మంచి ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ నిర్ణయం దేశీయ, అంతర్జాతీయ ఉల్లి మార్కెట్‌లను ప్రభావితం చేస్తుంది. సరైన సరఫరా, ధరల నియంత్రణతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

## మొదటి పేజీ తరువాయి

# ఆయనకు నాపై చాలా కోపం.. ఎందుకో తెలియదు

దీంతో ఈ వ్యవహారం కాస్తా పార్టీ అధినేత, నాటి సీఎం వైఎస్ జగన్‌తోపాటు సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి చేరింది. వారు సైతం విడదల రజినికి మద్దతుగా మాట్లాడడంతో.. పలువురు నేతలు పార్టీ వీడేందుకు సిద్దమయ్యారనే ఓ ప్రచారం సాగింది. అందులోభాగంగా లావు శ్రీకృష్ణదేవరాయులు గత ఎన్నికలకు ముందే వైసీపీ గుడ్ బై చెప్పి..టీడీపీలో చేరారు. తాజాగా మర్రి రాజశేఖర్ సైతం వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన అనంతరం ఆయన పట్ల వైసీపీ అధినేత వైఎస్ జగన్ వ్యవహరించిన వైఖరిని మీడియా ఎదుట ఎండగట్టిన సంగతి అందరికి తెలిసిందే.

# ఆటో వాలా గా మంత్రి సవిత



శ్రీ సత్యసాయి,పలనాడు జ్యోతి : రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆటో వాలా గా మారారు. ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణము కు చెందిన ఎన్.బి.కె ఫ్యాన్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే రాముకు స్వయం ఉపాధి కోసం మంత్రి సవిత తన సొంత నిధులతో నూతన ఆటోను కొనిచ్చి,కానుక ఇచ్చారు . ఈ సందర్భంగా మంత్రి ఆటోను స్వయంగా నడిపి కార్యకర్త రాముకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన విధంగా అండగా ఉండడంలో తన వంతు కర్తవ్యం గా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగి ందన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉండేందుకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ఎన్నికలకు సిద్ధమైన కెనడా ప్రధాని మార్క్ కార్నీ- ఏప్రిల్ 28నే ఎలక్షన్స్




కెనడా,పలనాడు జ్యోతి : ఇటీవల కెనడా ప్రధానిగా పగ్గాలుచేపట్టిన మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు సిద్ధమైనట్లు సమాచారం. ఏప్రిల్ 28న పార్లమెంటు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇవాళ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని ప్రభుత్వవర్గాలు తెలిపాయి. ప్రధాని కార్నీ ఒట్టావా నుంచి బరిలోకి దిగనున్నారు. జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేశారు. దీనితో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా కార్నీని ఎన్నుకున్నారు. కొత్త నాయకత్వం ఏర్పడిన తర్వాత గ్లోబల్ న్యూస్ నిర్వహించిన పోల్ సర్వేల్లో ఓటర్లు అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. 42 శాతం ఓటర్లు లిబరల్ పార్టీకి మద్దతుగా, 36శాతం మంది కన్జర్వేటర్లకు అనుకూలంగా ఉన్నారు. 48 శాతం ప్రజలు మార్క్ కార్నీ నాయకత్వాన్ని ఆమోదించగా, 30 శాతం వ్యతిరేకిస్తున్నట్లు సర్వేల్లో వెల్లడైంది.

# పోరాడి ఓడిన రాజస్తాన్.. తొలి మ్యాచ్‌లో హైదరాబాద్‌దే విజయం




హైదరాబాద్, పలనాడు జ్యోతి : హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్స్‌లు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అందరూ ఓవర్‌కు దాదాపు 10 పరుగులు ఇచ్చారు. తీక్షణ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. దేశ్‌పాండే మూడు వికెట్లు తీశాడు. సందీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. 287 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు మంచి ఆరంభం దక్కలేదు. 50 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 6 సిక్స్‌లు, 5 ఫోర్లతో 70), సంజూ శాంసన్ (37 బంతుల్లో 4 సిక్స్‌లు, 7 ఫోర్లతో 66) విజయంపై ఆశలు రేకెత్తించారు. వారు అవుటైన తర్వాత విజయంపై ఆశలు సన్నగిల్లాయి. అయితే చివర్లో హెట్ మేయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34) పోరాడారు. కానీ అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో రాజస్తాన్ టీమ్‌కు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్, సిమర్జీత్ సింగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. షమీ, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు.

# ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి



అమరావతి బ్యూరో : పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండ్యన్‌ను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి శుక్రవారం కలిసి ఆశాల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆశాలను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఆశాలకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ లేక అనారోగ్యంతో మృతి చెందితే వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం లేదన్నారు. ఇతర పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి పని చేసిన ఆశా వర్కర్లను ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని తెలిపారు. భారత లేబర్ కాన్ఫరెన్స్‌లో స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం అంగీకరిచిందని, కానీ అమలు చేయడం లేదన్నారు.

బాధిత మహిళలకు చంద్రమ్మ పోరాటం స్ఫూర్తి

శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, గెద్దలపాడు గ్రామంలో ఆశా వర్కర్ చంద్రమ్మను అక్రమంగా తొలగించి, గ్రామ బహిష్కరణ చేసిన గ్రామ పెద్దలపై విజయం సాధించిన చంద్రమ్మ పోరాటం బాధిత మహిళలకు స్ఫూర్తి అని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి పేర్కొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
సోమవారం.24.03.2025

# ఎన్ఆర్ఐ కొలికొండ శశిధర్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలుసేవా కార్యక్రమాలు





పిఠాపురం పలనాటి జ్యోతి మార్చ్ 23: పిఠాపురం నియోజకవర్గం డిప్యూటీ సీఎం మరియు పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తిదాయకంగా తీసుకుని అభ్యుదయ భావాలు కలిగినటి వంటి వ్యక్తి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ కొలికొండ శశిధర్ యాదవ్ జన్మదిన పురస్కరించుకుని జనసేన పార్టీ బిసి నాయకులు నక్క బద్రి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సుమారు 5 గ్రామాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ బిసి నాయకులు నక్క బద్రి మాట్లాడుతూ పరులకు సాయపడే ఆలోచన ఉన్నవాడు గొప్పోడిని అటువంటి ఆలోచన కలిగిన వ్యక్తి శశి యాదవ్ అని ఈయన జన్మదిన వేడుకలను కొడవలి గ్రామంలో చందుర్తి గ్రామంలో చేబ్రోలు గ్రామంలో శ్రీరాంపురం గ్రామంలో పిఠాపురం పట్టంలోని బిసి బాలురు హాస్టల్ నందు నిర్వహించమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వృద్ధులకు వితంతువులకు చీరలో దుప్పట్లు పంచడం జరిగిందని,అలాగే బీసీ బాలురు హాస్టల్ నందు సుమారు 158 మందికి స్నాక్స్ కేకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు కె.గౌరీ, యు.అమలా, పిఠాపురం పట్టణ జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్, కొడవలి గ్రామంలో నక్క నారాయణమూర్తి,

చందుర్తిలో కుంజర్ల అప్పారావు, ఉదయ్, చేబ్రోలు మట్ల సత్తిబాబు,అల్లం దొరబాబు, పెద్దింటీ శివ,చిన్న, శ్రీ రాంపురం పిర్ల శివాజీ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణే కూటమి తొలి ప్రాధాన్యం

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

## పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

## ఏపీ శాసనసభ హక్కుల చైర్మన్ , మాజీమంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట : మార్చి 23: సీఎం సహాయ నిధి పేదలకు వరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల చైర్మన్ పితాని సత్యనారాయణ అన్నారు. 20 మందికి ముఖ్యమంత్రి సహాయనిధిరూ.17,42,747 విలువగల చెక్కులు పంపిణీఆచంట నియోజకవర్గంలో దిగువనున్న పేద వర్గాలకు సంబంధించిఅనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 20 మంది బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రూ. 17,42,747 విలువ గల చెక్కులు అందజేశారు. ఆచంట మండలం ఆచంట గ్రామానికి చెందిన యన్ . చరత్ చంద్ర రూ.44,161 దమ్మ సత్యవతి రూ. 20,000 వల్లూరు గ్రామనికి చెందిన తోటకూర పద్మావతి రూ.2,13,916 పెనుమంచిలి గ్రామం చెందిన బుసరపు అనంత లక్ష్మి రూ.23,920 నల్లమోతు జ్ఞాన దీపిక రూ.2,45,838 భిమలాపురం చెందిన నల్లా వెంకట దుర్గారావు రూ.62,038 పెదమల్లం చెందిన ఆదిముల్లం శేషాదేవి రూ.26,218 పెనుగొండ మండలం పెనుగొండ గ్రామానికి చెందిన చలుమూరి సూర్యనారాయణ రూ.26,218 వడలి గ్రామానికి చెందిన అంగర హేమంత్ వెంకట కుమార్ రూ.1,31,867 గుర్రం సత్యనారాయణ రూ.35,700 చినమల్లం గ్రామానికి చెందిన కొండేటి రాఘవులు రూ.43,246 కుడిపూడి కృష్ణయ్య రూ.65,000 ముల్లపర్రు గ్రానికి చెందిన యాండ్ర మోహనరావు రూ.45,426 కొటాలపర్రు ఆచంట వెంకటేశ్వర్లు రూ.42,000 సిద్ధాంతం భూపతి వీరవేని రూ.46,479 పోడూరు మండలం పెమ్మరాజు పోలవరం నాగరాజు రామసీత రూ.30,000 పెనుమంత్ర మండలం లో కోణాల వీర రాఘవ రెడ్డి రూ.1,18,013 మాముడూరు తుంగా లెనిన్ రూ.2,53,913 భట్లమాగుటూరు అగ్నిహోత్రం హిమబిందు రూ.42,833 నత్తారామేశ్వరం కర్రి ఏసు ప్రభాకరరెడ్డిరూ.2,25,961 నగదు గల చెక్కులను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల లోకేశ్వరరావు ,జవ్వాది బాలాజీ,ఏడిద శ్రీను ,గూడూరి మురళి,టి.ఎన్.వి. రెడ్డి ,టి. శ్రీరామ దుర్గారెడ్డి ,అంగర ప్రసాద్ ,ఉప్పలపాటి చంటి,యం.కూర్మ శ్రీనివాస రావు , బొక్కా సుబ్రహ్మణ్యం,చిట్టూరి సుబ్రహ్మణ్యం,మడిమట్ల సీతారామచంద్రమూర్తి ,పైడియ్య ,గుర్రాల సూరిబాబు,దేవెల్ల రమేష్,తాళ్ళం శ్రీనివాసు,శివ,చింతపల్లి గనిరాజు,బొబ్బిలి శ్రీనివాస రావు,కడలి సత్యనారాయణ,కట్టా శ్రీను,వెన్నపువెంకటేశ్వరరావు,అకుమర్తి మోహనరావు,చామన అంజిబాబు,మంగిన రాము,పాతపాటి సూర్యనారాయణ రాజు,కేతసూర్యనారాయణ,యాండ్ర మోహన్ గణేష్,కేతా రామకృష్ణ,జంగం చిట్టిబాబు ,కోణాల శ్రీనివాసరెడ్డి,కొండేటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఫారమ్ పాండ్ (సేద్యపు నీటి కుంట)-ఇంకుడు గుంతలు శంకుస్థాపన చేసిన పోలవరం శాసనసభ్యులు





పోలవరం/టీ నరసాపురం (పలనాడు జ్యోతి ప్రతినిధి) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న సేద్యపు నీటి కుంట కార్యక్రమాన్ని ఈరోజు ఏలూరు జిల్లా/టీ నరసాపురం మండలంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమునుగు రవి. మండల ప్రెసిడెంట్ అడపా నాగరాజు, మండల తాసిల్దారు, రెవిన్యూ సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామతీర్థం బీచ్ పర్యాటక అభివృద్ధికి శ్రీకారం



విడవలూరు( పలనాడు జ్యోతి ) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో రామతీర్థం, మైపాడు బీచ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ విడవలూరు మండలంలోని రామతీర్థంలో తరంగ్ రిసార్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్ "తరంగ్ రిసార్ట్స్" పేరిట పునః ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిసార్ట్ నిర్వాహకులైన ఈవెంట్స్ వెంకటేశ్వర రావును ఈ సందర్భంగా అభినందించారు. వీకెండ్స్ సందర్భంగా బీచ్ సందర్శించే పర్యాటకులకు "తరంగ్ రిసార్ట్స్" ప్రయోజనకరంగా వుంటుందన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న రామతీర్థం గ్రామం తరంగ్ రిసార్ట్స్ నిర్మాణంతో పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రిసార్ట్ యాజమాన్యాన్ని కోరారు. రిసార్ట్ నిర్వాహకులకు సహాయ సహకారాలు అందించి రామతీర్థం పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె స్థానికులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండల ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, ఎ విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, యువ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, సత్యంరెడ్డి ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ మో వారు బహూకరించిన నూతన వాటర్ ట్యాంక్ లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బత్తిన నాగలక్ష్మి




జంగారెడ్డిగూడెం/ (పలనాడు జ్యోతి ప్రతినిధి) జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం నందు జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మీ చేతుల మీదగా టెక్సమో వారు నూతనంగా మున్సిపాలిటీకి బహుకరించిన వాటర్ ట్యాంకులు ఓపెన్ చేశారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి కాలంలో జంగారెడ్డిగూడెం పుర ప్రజలకు ఎటువంటి త్రాగునీటి కొరత లేకుండా చూసుకుంటామని ఒకవేళ ఎక్కడైనా సమస్యలు ఉంటే స్థానిక సచివాలయం కి వెళ్లి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉగ్గం దుర్గాప్రసాద్ నంబూరు, బద్దెన చిన్న,రామచంద్రరాజు, టెక్స్ మో శ్రీరాములు, బీజేపీ మురళీ , చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, దాకారపు కృష్ణ మున్సిపల్ వెయ్యి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# దళితులపై దాడులు అరికట్టాలి

## దూషించిన సోమిశెట్టి గణేష్ ని అరెస్టు చేయాలి

## ఎస్పీకి ఫిర్యాదు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు!




నల్లజర్ల / (పలనాడు జ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం నల్లజర్ల పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఎన్బీఎం మురళీకృష్ణకు కులం పేరుతో దూషించిన అనంతపల్లి గ్రామవాసి సోమిశెట్టి గణేష్, పోతవరం గ్రామానికి చెందిన చింత నాగేంద్ర లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకి వినతి పత్రం అందించగా జాతిని తిట్టిన వారు ఎవరైనా ఉపేక్షించెదలేదని దూషించిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోమని సీఐ రాంబాబుకి ఆదేశాలు జారీ చేశారు మాదికుల ఐక్యత వర్ధిల్లాలని పోలీస్ స్టేషన్ ఎదురుగా నినాదాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాదిగ రక్షణ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కండెల్లి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి రాజేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మర్రి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెట్టే శ్రీను వాసరావు, గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షులు ఒరిగేటి అనిల్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గెరా శ్రీను, మోదుగ సుబ్బారావు, రాచర్ల రాంబాబు, ఏపీఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు మర్రిశోభన్ బాబు, ఉపాధ్యక్షులు తానిగడపసిద్దు,ఈ కార్యక్రమంలోపెద్దఎత్తున మాదిగనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత కుల వృత్తుల కోసం పరిరక్షణ కోసం పెద్దన్న పాత్ర పోషిస్తా మాజీమంత్రి పితాని సత్యనారాయణ

## యావదాస్తిని జాతి కోసం ఖర్చు చేసిన గొప్ప సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి

## 172 జయంతి సందర్భంగా పితాని ఘన నివాళి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట: మార్చి 23: యావదాస్తిని జాతి కోసం ఖర్చు చేసిన గొప్ప సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి అని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే ఏపీ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారంతూర్పుగోదావరి జిల్లారాజమహేంద్రవరంలో దివంగత నేత శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి 172 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గీత కార్మికులకు కూటమి ప్రభుత్వం మంచి చేసిందని తెలిపారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వ హామీ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బ్రాందీ షాపుల్లో రాయితీలు ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు అయితే కుల సంఘాలకు కాకుండా సిండికేట్లకు రాయితీ షాపులు దక్కాయని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ షాపులు కుల వృత్తి సంఘాలకు దక్కేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామన్నారు ఈ ప్రభుత్వం ఆలోచన గీత కార్మికుల వ్యాపారం పోయిన కారణంగా 50 శాతం అయితే ఇవ్వాలని జాతిపెద్దగాప్రజాప్రతినిధిగా కాపాడవలసిన బాధ్యత మాపై ఉందన్నారు వచ్చే అబ్కారివిధానంలో2026-27 వచ్చేఅబ్కారి చట్టంలో గీత కార్మికుల పరిరక్షణ చట్టం తీసుకువస్తామని చెప్పారు అన్ని కులాలను కలుపుకుని గీత కులవృత్తి సంఘాలుపోరాడాలన్నారు అవసరమైతే బలహీన వర్గాల గళం విప్పే ఆలోచన చేస్తున్నామని అన్నారు. బలహీన వర్గాల్లో ఐదు కార్పొరేషన్లు ఒకటిగా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కొనగళ్ళ నారాయణ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, సంఘ నాయకులు పాల్గొన్నారు

# జీవి ఎస్ ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో తేనె పెట్టెలు మరియు పరికరములు పంపిణీ



పోలవరం/ (పలనాడు జ్యోతి ప్రతినిధి): పోలవరం మండలం రెడ్డి కుంకాల గ్రామంలో శనివారం జివి ఎస్ ఎస్ ఎస్ (గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ) వారి ఆధ్వర్యంలో తేనె పెట్టెలు మరియు పరికరములు 31 మంది గిరిజన రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి చక్కని అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు సంస్థ డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా గిరిజనులకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగానే ఈ మారుమూల ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో లబ్ధిదారులకు గత నెలలో ట్రైనింగ్ ఇచ్చి వారికి తేనె పెట్టెలు పరికరములు ఇవ్వడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు ఈ సంస్థ ద్వారా గిరిజనులను అభివృద్ధి చేయటానికి గిరిజనుల సహకరిస్తే తమ వంతు ఎల్లవేళలా కృషి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఐటీడీఏ హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఏపీ ఎస్టి సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు పోలవరంజడ్పిటిసి హేమ కుమారిఏపీ స్టేట్ టిడిపి ఎస్టి సెల్ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుర్సందుర్గారావు, సర్పంచ్ గంగాదేవి జనసేన నాయకులు కోటంలక్ష్మణరావు కరకంపోతురాజు గ్రామ ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విడవలూరు మాజీ సర్పంచ్ మాతూరు జయలక్ష్మి ని పరామర్శించిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



విడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 22 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలో మాజీ శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అక్క విడవలూరు మాజీ సర్పంచ్ మాతూరు జయలక్ష్మమ్మ భర్త మాతూరు రామసుబ్బారెడ్డి ఇటీవల మరణించిన సందర్భంగా వారిని పరామర్శించి ఓదార్చిన కోవూరు నియోజకవర్గ శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాజీ శాసన సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ని ఫోన్ లో పరామర్శించడం జరిగింది

# అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి కి విరాళాల వెల్లువ





అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్ 23 :తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కొంపెల్ల అలివేలు కుటుంబ సమేతంగా అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా రూ.1,00,116/- లు కోనసీమలోని తాటిపాక కు గ్రామానికి చెందిన లక్కించిట్టి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా 50 వేల రూపాయలు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వన్నేరప్ప

హిందూపురం :పలనాడు జ్యోతి: హిందూపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కెవిఎల్ వన్నేరప్ప, ప్రధాన కార్యదర్శిగా పివి.రామచంద్రప్ప ఎన్నికయ్యారు. ఇటీవల బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారి కేసీ.రఘునాథ్ రెడ్డి నోటిఫికేషన్ విడుదల చేశారు. అధ్యక్ష స్థానం కోసం వన్నేరప్ప, కెహెచ్.గోపాల్ నామినేషన్ దాఖలు చేయగా ప్రధాన కార్యదర్శి స్థానం కోసం పివి.రామచంద్రప్ప, కృష్ణమూర్తి, మురళి పోటీ పడ్డారు. సీనియర్ న్యాయవాదులు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో చర్చించి ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వన్నేరప్ప అధ్యక్షులుగా, పివి రామచంద్రప్ప ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
సోమవారం.24.03.2025

## సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



అమరావతి పలనాడు జ్యోతి ఈరోజు గుంటూరులో భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ మెడెక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొనియాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మరియు ప్రముఖ గుండె వైద్య నిపుణులు గోపాలకృష్ణ గోఖలే తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



తెనాలి( పల్నాడు జ్యోతి) మార్చి 23, విజయవాడ నుంచి రేపల్లె వెళ్లే కరకట్ట కొల్లిపర దగ్గరలో హై లెవెల్ వంతెన నిర్మాణం శంకుస్థాపన చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రి ఎంపీ కేంద్ర కమ్యూనికేషన్, సమాచార సహాయ శాఖమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్,గుంటూరు- కృష్ణ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదివారం కొల్లిపర గ్రామంలో 4 కోట్ల19 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కె డబ్ల్యూ కాల్వ మీద హైలెవల్ వంతెన శంకుస్థాపన చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితమే నిధులు మంజూరైన ఇప్పటివరకు ఏం చేస్తున్నారని అధికారులను నిలదీశారు కారణాలు చెప్పి పనిలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు, అదేవిధంగా మే నెల చివరికల్లా ఈ వంతెనను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలతో రాజకీయ పబ్బం



విడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 22 శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరుటీడీపీ నాయకులు వంశీరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ముసుగు తొలగించాలని, వీరి చలపతిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని టీడీపీ నాయకులు వంశీరెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ నాయకుడు వీరి చలపతి ప్రెస్‌మీట్‌లో చెప్పిన అబద్దాలను ఆయన ఎండగట్టారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఏఎంసీ పదవి ఎస్సీ రిజర్వేషన్ అంటూ మాట్లాడుతున్నారని, అసలు ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని చెప్పారు. ప్రభుత్వమే ఇప్పటివరకు ఎలాంటి గెజిట్ ఇవ్వకుంటే.. ప్రసన్నకుమార్‌రెడ్డి ఎందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ఎస్టీ మహిళల రిజర్వేషన్‌ను ఎలా దుర్వినియోగం చేశారో కోవూరు ప్రజలందరికీ తెలుసన్నారు. చందన, చెంచమ్మ అనే ఎస్టీ మహిళలతో బలవంతంగా వారి పదవులకు రాజీనామా చేయించిన ఘనత మీకే దక్కుతుందన్నారు. కనీసం సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారాలు చేసే మీరా బడుగు, బలహీన వర్గాల గురించి మాట్లాడేది అని ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్నప్పుడు ప్రసన్న ఎస్సీ, ఎస్టీలకు ఎంతమాత్రం న్యాయం చేశారో చెప్పాలన్నారు. వేమిరెడ్డి దంపతులపై తప్పుడు ప్రచారాలు చేస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంతోషంగా ఉన్నారని ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు కనిపించడం లేదా అని అన్నారు తాను జాబ్ కార్డు ద్వారా అక్రమాలు చేశారని చెప్పిస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి దాని ద్వారా తాను ఒక్క రూపాయి లావాదేవీలు జరిగాయా అని ప్రశ్నించారు. ఎప్పుడో 2016లో వచ్చిన జాబ్ కార్డును ఇప్పుడు తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకొనేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇది బీపీఎల్ కుటుంబాలకు సంబంధించి ఇచ్చిన కార్డని, దీని ద్వారా అక్రమాలు జరిగితే దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వమే అధికారంలో ఉందని, తప్పుడు కార్డు అయితే అప్పుడు ఎందుకు దీనిమీద మీరు మాట్లాడలేదని ప్రశ్నించారు. కోవూరు నియోజకవర్గంలో తప్పుడు ఏం లేకపోవడంతో మాట్లాడటానికి ఏం లేక.. ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారా అని అన్నారు. తోక పత్రికల్లో తప్పుడు రాతలు రాయిస్తున్నారని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 2017 నుంచి వేమిరెడ్డి దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, వైసీపీ హయాంలో కూడా వారు ప్రజా సేవ చేశారన్నారు. ఇదే ప్రసన్న కుమార్ రెడ్డి.. వి.పి.ఆర్ ఫౌండేషన్ తరఫున అనేక పనులు చేయించుకున్నారన్నారు. అలాంటిది విపిఆర్ ఫౌండేషన్ పై అభాండాలు వేయడం సరైంది కాదన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దాసరి మహేంద్ర



కావలి, పలనాడు జ్యోతి : విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇటీవల జరిగిన ఏపీ తెలుగు నాడు ఆటో డ్రైవర్ అసోసియేషన్ రాష్ట్ర మహాసభల్లో నెల్లూరు జిల్లా కావలి కి చెందిన టిఎన్ టియుసి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి మహేంద్రకు టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘు రామరాజు అవార్డును అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కష్టపడి పనిచేసినందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు కావలి నియోజకవర్గం తరపున నన్ను సిఫార్సు చేయడం జరిగిందని, నెల్లూరు జిల్లా తరపున ఈ అవార్డును అందుకోవడం జరిగిందని, జిల్లా తరపున ఎన్నికైన ఏకైక వ్యక్తిని నేను అని మహేంద్ర తెలిపారు. సిఫార్సు చేసిన ఎమ్మెల్యే కు మహేంద్ర ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు మహేంద్రను అభినందించారు.

## కోవూరు మసీదు వీదిలో గల మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న చేజర్ల



కోవూరు (పలనాడు జ్యోతి )మార్చి 22 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరులో రంజాన్ మాసం సందర్భంగా కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో కోవూరు పట్టణంలోని మసీదు వీదిలో గల మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో కఠినమైన ఉపవాసదీక్షలో ఉంటున్న ( సబ్ రోజ్ దారొంకో రంజాన్ ముబారక్ )ముస్లిం సోదరులందరు..నిత్యం ఆచరించే ప్రార్థనలతో పాటూ, రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులందరికి అల్లా శక్తిని ప్రసాదించాలని కోరుకుంటూ..మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు వీరి వెంట ముస్లిం పెద్దలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరు విజయ్, ఇందుపూరు మురళి కృష్ణ రెడ్డి,గొర్రెపాటి నరసింహ,మరుబోయిన వెంకటేశ్వర్లు,సజ్జా అశోక్,సప్పరం వెంకటేశ్వర్లు, జి శివకుమార్ తదితరులు ఉన్నారు

## పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన వల్ల నష్టపోతం...

### చంద్రబాబు, పవన్, జగన్ మేల్కోండి...
### కాంగ్రెస్ కిసాన్ సెల్ ఛైర్మెన్ కామన ధ్వజం...




మండపేట ప్ పలనాడు జ్యోతి మార్చి 23:పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై తమ వాణిని బలంగా వినిపించేందుకు వెనకడుగు వేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి లు గాఢ నిద్ర నుండి మేల్కొని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ఛైర్మెన్ కామన ప్రభాకరరావు ధ్వజమెత్తారు.మండపేట కాంగ్రెస్ కార్యలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణకు దిగాయన్నారు. ఇందులో భాగంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జేఏసీ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రం నుండి ఏ ఒక్కరూ నోరు మెదపడం లేదని ఎద్దేవా చేసారు.దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయనిహొపేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్లహొకొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. మరికొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడం వలనహొ ప్రాంతీయ అసమానతలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్నారు.దక్షిణ భారతదేశానికి ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయని పేర్కొన్నారు.కేంద్రం నుంచి అందే సహాయంతో పాటు దక్షిణాదికి రాజకీయ ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోతుందన్నారు.దేశ అభివృద్ధికి సహకరించిన దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతనిధ్యం తగ్గడం అన్యాయమని పేర్కొన్నారు.హొజనాభా నియంత్రణ కోసం అప్పట్లో ఇందిరమ్మ చెప్పిన సూచనలు పాటించి, పాటుపడిన రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాది రాష్ట్రాల జనాభా నియంత్రణ పాటించలేదన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు రెట్టింపు అవుతాయన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో వీటి స్థానాలు పెరగవని అపుడు రాజకీయంగా వెనుక బాటు తనం కలుతుందని దుయ్య బట్టారు. మరో 20 ఏళ్లు వరకు ఈ ప్రక్రియ చేపట్టవద్దని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ తో పోరాటం చేస్తున్న తమిళ నాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ఆదర్శం గా తీసుకొని ఆయనను మద్దతు ఇవ్వాలని కా మన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడేందుకు తక్షణమే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఏం పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిలు తమ గళం వినిపించాలని కోరారు. ప్రధాని మోడీ నీ కలిసి ఈ పునర్ విభజన ను అడ్డుకోవాలని కోరారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు కొడవళ్ళ వెంకట సుబ్బారావు, పిల్లి అప్పన్న, మగుళ్ళ శ్రీనివాస్, అలమం డ సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## దొమ్మేటి వెంకట రెడ్డి 172 వ జయంతి వేడుకలు



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 23: కీర్తి శేషులు దొమ్మేటి వేంకట రెడ్డి జయంతి వేడుకలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించి వారిపై నున్న అభిమానాన్ని చాటుకున్నారు. వారికి నివాళులు అర్పించిన వారిలో ముఖ్యులు దివంగత వేంకట రెడ్డి ముని మనమడు, ఇటీవల మరణించిన దొమ్మేటి బాబూ రావు ( వేంకట స్వామి) కుమారుడు దొమ్మేటి గోపాల కృష్ణ అమెరికా నుండి విచ్చేసి నివాళులు అర్పించారు. వారితో పాటు భారతీయ గీత కులాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాయుడు శ్రీరామ చంద్ర మూర్తి, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులు కోళ్ల ఈశ్వర సత్య ప్రసాద్, ప్రముఖ శెట్టిబలిజ నాయకులు మాట్టపర్తి మురళీ కృష్ణ పాల్గొని ప్రసంగించారు.అటు బర్మా( మైన్మార్) లో అనేక సంవత్సరాలుగా గుబ్బల సత్యనారాయణ తదితరులు నిర్వహిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ శెట్టిబలిజ సంఘం కూడా వెంకట రెడ్డి కార్యక్రమాలు నిర్వహించుతూ విదేశాల్లో కూడా శెట్టిబలిజ గౌరవ ప్రతిష్టలు నలుదిశలా వ్యాపింప జేశారు.ఇటీవల హెల్పింగ్ హాండ్స్ అంటూ హైదరాబాద్ నుండి గుత్తుల మీరా కుమార్ అనేక మంది అభాగ్యులకు దొమ్మేటి వేంకట రెడ్డి పేరు మీద మెరుగైన ఆర్థిక సేవలు అందించింది.గతంలో పెళ్ళి సంబంధాలు వెతకడం చాలా ఖర్చుతో కూడుకుని ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు గుబ్బల పెళ్లి పందిరి, కళ్యాణ మండలి వంటి సంస్థలు అనేక ఉత్తమ సేవలు కొనసాగిస్తున్నాయి.అన్యాయం జరిగిన చోట వారి వంతు సహాయంగా శెట్టి బలిజ యాక్షన్ ఫోర్స్ కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. స్వతంత్ర భారతావనికి ముందు మన పెద్దలు అనేక ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సమస్యలను ఎదుర్కొన్న విషయం అందరికీ తెలిసిందే. స్వాతంత్రానంతరం కూడా అందరికీ, ముఖ్యంగా యువతకు ప్రజాస్వామ్య ఫలాలు ఇంకా అందక పోవడం చాలా విచారకరం,రాజ్యం లో పౌరులు అందరూ సమానులే.రాజ్యం లో ఐదు లక్షణాలు తప్పనిసరి, .ప్రజలు ,ప్రభుత్వం, పరిపాలన,భూభాగం, సార్వ భౌమాధికారం ఉండాలి.ఆంధ్ర ప్రదేశ్ లో గీత కులాలు శెట్టి బలిజ, గౌడ, ఈడిగా, శ్రీశయన, యాత.... వున్నాయి. కానీ శెట్టి బలిజ కులస్తులు చాలా మంది ఆర్థికంగా,సామాజికంగా రాజకీయంగా గా దోపిడీకి గురవతున్నారు.నాటి రాజ్యాంగ సభలో ఇటువంటి అనగారిన కులాల ఔన్నత్యాన్ని కాపాడటానికి, ఆనాడే రాజ్యాంగ సభలో కే ఏం మున్షీ సమాన అవకాశాలు అన్ని కులాలకు వుండాలని గళ మెత్తారు. దోపిడీకి గురైన కులాలకు 46 వ రాజ్యాంగ అధికరణ కాపాడుతుంది.నేటికీ అటు ఉద్యోగాల్లో,వ్యాపారుల్లో, రాజకీయాల్లో కేవలం కొన్ని కులాలు మాత్రమే అందరినీ శాసిస్తున్నాయి.1920 లో డీ ఎన్ శెట్టి డీ వీ రెడ్డి హైస్కూల్ ద్వారా నాటి ఉన్నత కులాలకు సహితం విద్య నందించిన మహనీయులు మన పూర్వీకులు,మొట్ట మొదట అన్ని కులాలతో తెలుగు సంఘాన్ని స్థాపించిన ఘనత కూడా మన దొమ్మేటి వారికే దగ్గుతుందని పేర్కొన్నారు.దొమ్మేటి రాఘవులు గుఱ్ఱపు స్వారీ లో దిట్ట,అనేక గుఱ్ఱపు పందేలలో పాల్గొనీ విజేతగా నిలిచిన శౌర్య వంతుడు, దొమ్మేటి సూర్యనారాయణ గొప్పనటుడు,ఆ రోజుల్లో రౌడీలకు రౌడీ రంగూన్ రౌడీ అనే వారు.నాటి నటీ మణి కన్నాంబ తో అనేక సినిమాలు చేసి నాటి ఆంగ్లేయ గవర్నర్ తో బంగారు గండ పెండేరం తొడిగించుకున్న ఘనుడు. దొమ్మేటి నరసయ్య శెట్టి పేరూరు హైస్కూల్ కు 46 ఎకరాలు ఇచ్చిన స్థలదాత అని,గతంలో కంటే నేడు మరింత ఐక్యత, సఖ్యత పెరగడం ఆనంద దాయకం అని పలువురు వక్తలు విన్న వించారు.డాక్టర్ రాయుడు రామ చంద్ర మూర్తి , భారతీయ గీత కులాల సమాఖ్య కార్య దర్శి తదితరులు పాల్గొన్నారు.

## దానాలాన్నిటిలో చాలా గొప్పది రక్తదానం జనసేన పార్టీ ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్




పలనాడు జ్యోతి మార్చి 23 :అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పత్రిక ప్రకటన: పాడేరు మండలం వర్తనాపల్లి గ్రామంకు చెందిన కె.సంధ్య అను నిండు గర్భిణీ స్త్రీకు బ్లడ్ పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరం కావడంతో జనసేన పార్టీ నాయకులు అనిల్ కుమార్ ను సంప్రదించగా పాడేరు ప్రభుత్వ శిశు సంక్షేమ ఆసుపత్రికి వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది... అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఈ సందర్భంగా ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దానాలన్నిటిలోనూచాలా గొప్పది రక్తదానం అనేది చాలా గొప్పదనే చెప్పాలి.. ఎందుకంటే ఏ దానం చేసినా వస్తువైనా, పదార్థమైన మనిషి కృత్రిమంగా తయారు చేసే అవకాశం ఉంది.. కొన్ని క్రియేట్ చెయ్యచ్చు.. కానీ రక్తాన్ని మాత్రం సృష్టించలేం.. అది కేవలం మనిషి నుంచి మనిషికి మాత్రమే ఇవ్వాలి..స్వచ్ఛందంగా ఎటువంటి అపోహలు లేకుండా మనిషి రక్తదానం చెయ్యచ్చు అని రక్తదానం ఇచ్చిన అనంతరం మనకు చాలా ఆరోగ్యం ఉంటుందని వివరణ ఇచ్చారు... ముఖ్యంగా చాలా చోట్ల కొందరు వ్యక్తులు రక్తదానం చేయడానికి ఆలోచిస్తూ ఉంటారు... ప్రమాదవశాత్తు ఏదన్నా జరిగి, ఆరోగ్య సమస్యలు వస్తే సదరు వ్యక్తులకి, రోగుల నుండి రక్తం ఇస్తే ఏమైపోతున్నామో అనే భయందోళనలతో ఉంటారు.. కానీ అలాంటి భయందోళన అవసరం లేదు మనం చాలా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా నిండు ప్రాణాన్ని మనం కాపాడిన వాళ్ళం అవ్వుతామని తెలిపారు... మాకు స్ఫూర్తి పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి,జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల.పవన్ కళ్యాణ్,జనసైనికులకు ఆదర్శమని ఎప్పటికీ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి 3 నుండి 6 నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు... చిరంజీవి,పవన్ కళ్యాణ్ ,జన్మదిన వేడుకలలో అనేక మంది జనసైనికులు, మెగా అభిమానులు స్వచ్ఛందంగా సేవ ట్రస్టులకు రక్తదానాలు చేశారని,పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య పిలుపు మేరకు పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో అనేక మంది జనసైనికులు రెడ్ క్రాస్ సొసైటీ కి స్వచ్ఛందంగా బ్లడ్ డొనేట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు...నిండు ప్రాణాన్ని కాపాడే అదృష్టం ఆ భగవంతుడు,నా తల్లి తండ్రులు నాకు ఇవ్వడం పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానన్నారు...ప్రతి ఒక్కరూ సమాజ సేవ చెయ్యాలని ముందుకొచ్చి బ్లడ్ ఇవ్వాలని రక్తదానం చెయ్యండి ప్రాణదాతలు గా నిలవండి అని పిలుపునిచ్చారు... అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి జనసేన నాయకులు జనసేన శ్రేణులు ఎప్పటికీ సిద్ధంగానే ఉంటామని తెలిపారు...ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు...బి

## అయినవిల్లి శ్రీ విగ్నేశ్వర స్వామి కి విరాళాల వెల్లువ





అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్ 23 :తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన కొంపెల్ల అలివేలు కుటుంబ సమేతంగా అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా రూ.1,00,116/- లు కోనసీమలోని తాటిపాక కు గ్రామానికి చెందిన లక్కించిట్టి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా 50 వేల రూపాయలు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.

## సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు వర్ధంతి వేడుకలు



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 23: సర్దార్ భగత్ సింగ్ సెంటర్ లో ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ నాగ సుధ కొండ ఆద్వర్యంలో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యొనుమల పద్మ రాజు ,మోకా వెంకట సుబ్బారావు లు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఫోటో లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పద్మ రాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లను ఉరి తీసిన రోజు ని అమరుల దినం గా మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. మోకా సుబ్బారావు మాట్లాడుతూ యువత ప్రస్తుతం గంజాయి మత్తులో జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, యువత భగత్ సింగ్ బాటలో నడవాలని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను ఎప్పటికీ మరవకూడదని తెలిపారు.ఆజాద్ నాగ సుధ కొండ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు ఎందరో ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకుని వచ్చి నేటి యువత కి పూలబాట వేశారు ఆ పూల బాటలోనే భారతీయులు అందరూ బతుకుతున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమం లో గారపాటి చంద్ర శెఖర్, మామిడిపల్లి త్రిమూర్తులు, పొలానాటి సురేష్,గారపాటి శ్రీనివాస్,కట్టా బుజ్జి,తిరుపూరి సతీష్,సత్తిరెడ్డి సతీష్ ,అరుణ్ కూమార్, బద్రి శ్రీ కాంత్ తదితరులు నివాళులు అర్పించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
సోమవారం.24.03.2025

# రూ.400లతో మూడేళ్ల వరకు పశువుల బీమా డాక్టర్ బషీర్

రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల, (మార్చి 23 ) : ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకంతో రైతులు ఒక్కో పాడి అవుకు రూ.400 ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకు బీమా వర్తిస్తుందని పశువైద్యాధికారి బషీర్ చెప్పారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పశు బీమా పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గానైజింగ్ సెక్రటరీ మేఘాల దేవి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాకినాడ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి



కొయ్యలగూడెం/మార్చి 23, (పలనాడు జ్యోతి ప్రతినిధి): కాకినాడ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవిని కొయ్యలగూడెంలో ఆమె నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు గతంలో కొయ్యలగూడెం తాసిల్దార్ కార్యాలయంలో రత్నమణి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం జరిగిందని టిడిపి పార్టీలో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపిస్తున్న మేఘాలదేవి పై ఉన్న అభిమానంతో ఆమెను కలుసుకోవడానికి రావడం జరిగిందని ఆమె పేర్కొన్నారు విధి నిర్వహణలో అంచెలంచెలుగా ప్రమోషన్లు తీసుకుంటూ ప్రస్తుతం కాకినాడ డిప్యూటీ కలెక్టర్ గ విధులు నిర్వహిస్తున్నట్లు రత్నమణి తెలిపారు.

# సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 కింద ఏపీకి నిధుల తగ్గుదల వాస్తవమేనా



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 22 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సక్ష్యం అంగన్వాడీ, పోషణ్ అభియాన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కేటాయింపు తగ్గిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. సక్ష్యం అంగన్‌వాడీ, పోషన్ అభియాన్ 2.0 పథకాలు మూడుగా పునర్వ్యవస్థీకరించబడినది నిజమేనా అని ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విడుదల చేసిన నిధులు 2019–20లో రూ.825 కోట్ల నుంచి 2023–24లో రూ.705 కోట్లకు తగ్గడానికి గల కారణాలపై ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్కు 2019–20 నుంచి ఫిబ్రవరి 2025 వరకు కేటాయించిన నిధుల వివరాలు ఆరా తీశారుఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సమస్యనుపరిష్కరించడానికి 15వ ఆర్థిక సంఘం సిఫార్సులతో అంగన్వాడీ, పోషణ్ అభియాన్, కౌమార బాలికల కోసం పథకంలో భాగంగా మూడు ప్రధాన అంశాలుగా వర్గీకరించామన్నారు. 6 నెలల నుంచి 6 ఏళ్ల వయస్సున్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 14–18 ఏళ్ల అమ్మాయిలు, ఈశాన్య ప్రాంతాలవారి కోసం పోషణ్ పథకం కింద సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్( ఎస్ ఎన్ పి ) అమలు చేయబడుతుందన్నారు. బాల్యం సంరక్షణ, విద్యను ప్రోత్సహించడం, అంగన్‌వాడీలను ఆధునీకరించడం, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడం వంటివి ఉన్నాయన్నారు. వార్షిక కార్యక్రమ అమలు ప్రణాళిక( ఏ పి ఐ పి ) సమావేశాల సమయంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల నుంచి స్వీకరించబడిన ప్రతిపాదనల ఆధారంగా మిషన్ పోషణ్ 2.0 కింద ఆయా రాష్ట్రాలకు నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు 2019–20 ఆర్థిక సంవత్సరం నుండి ఫిబ్రవరి 2025 వరకు మిషన్ పోషణ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన/విడుదల చేసిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయన్నారు. 2019–20లో 825.24 కోట్లు, 2020–21లో 701.82 కోట్లు, 2021–22లో 744.60 కోట్లు, 2022–23లో 827.79 కోట్లు, 2023–24లో 705.68 కోట్లు కాగా... 2024–25లో భాగంగా ఫిబ్రవరి చివరికి 521.79 కోట్లు కేటాయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ఖర్చు చేయని నిధులు, రాష్ట్రం చేసిన అదనపు వ్యయంతో పాటు సింగిల్ నోడల్ ఏజెన్సీ ( ఎస్ ఎన్ ఏ ) నిబంధనలను పాటించిన మేరకు ఆయా ఆర్థిక సంవత్సరాల్లో విడుదల చేయబడతాయన్నారు. మిషన్ పోషణ్ 2.0 కింద పోషకాహార లోపాన్ని తగ్గించడానికి, మెరుగైన ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంచడానికి తీవ్రమైన అక్యూట్ మాల్ న్యూట్రిషన్ ( ఎస్ ఏ ఎం )/ మోడరేట్ అక్యూట్ పోషకాహార లోపం( ఎం ఏ ఎం ) వంటి వాటిని ఆయుష్ పద్ధతుల ద్వారా సరిదిద్దడంపై దృష్టి పెడుతున్నామన్నారు.

# ముక్తేశ్వరంలో రారాజు జిమ్ ప్రారంభించిన ఒంటెద్దు వెంకన్ననాయుడు



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 23 :అయినవిల్లి మండలం ముక్తీశ్వరం లో రారాజు జిమ్ ను వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు ఒంటెద్దు వెంకన్న నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ గన్నవరం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎనుముల కృష్ణ పద్మరాజు, జనసేన నాయకులు మద్ద చంటిబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆచంట నియోజకవర్గం మాల సంఘాల జెఏసి చైర్మన్ గా సుంకర సీతారామ్



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట: మార్చి 23: ఆచంట నియోజకవర్గం మాల సంఘాల జెఏసి చైర్మన్ గా సుంకర సీతారామ్ ను నియమించినట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, రాష్ట్ర జె ఏసి కన్వీనర్ గుమ్మాపుసూర్య వరప్రసాద్ తదితరులు తెలిపారు,ఈ సందర్భంగా ఆచంట లో జరిగిన మాల జెఏసిసమావేశంలోనియోజకవర్గం మాల జె ఏ సి కార్యావర్గాన్ని ఎంపిక చేశారు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు గా బీరా మధు నియోజకవర్గం కన్వీనర్ గా మట్టా రాము.ఆచంట జె ఏసి చైర్మన్ గా కోట వెంకటేశ్వర రావు ఆచంట మండల కన్వీనర్ గా పీతల అంబెడ్కర్ కో కన్వీనర్ గా నక్కా మహేష్ యూత్ కన్వీనర్ గా తరివిట్ల అరుణ్ పెనుగొండ జె ఏ సి చైర్మన్ గా జెంత్రీ శ్రీను కన్వీనర్ గా పులిదిండి వెంకటేశ్వర రావు కో కన్వీనర్ గా చిక్కాల రాజు యూత్ కన్వీనర్ గా ఊటల రాజా శేఖర్ .పెనుమంట్ర జె ఏ సి చైర్మన్ గా ఈది ప్రవీణ్ కన్వీనర్ గా ప్రసన్న కుమార్ కో కన్వీనర్ గా జి. ఈశ్వర్ యూత్ కన్వీనర్ విజయ్ కుమార్ పోడూరు జెఏసి చైర్మన్ గా పోతుమూడి రామ చంద్ర రావు కన్వీనర్ గా బూడితి భీమరావు కో కన్వీనర్ గా పిల్లి నాగన్న యూత్ కన్వీనర్ గా గొట్టుముక్కల సునీల్ వర్మ లను నియమించినట్లు తెలిపారు .ఎస్సి వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ వైఖరి పై నియోజకవర్గ స్థాయిలో నూతన కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టానున్నామని తెలిపారు,ఎస్సి వర్గీకరణ ను వెంటనే నిలుపుదల చేయాలనీ డిమాండ్ చేశారు అలాగే మాలల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు, నూతన కమిటీ పలువురు మాల సంఘాల జెఏ సి నాయకులుఅభినందించారు.,ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు ఆచంట సర్పంచ్ కోటసరోజినీ,బండి సుందర రామ మూర్తి, ఉన్నమట్ల మునిబాబుజిల్లెళ్ళ సుదమాకటికితల రాజారావు సోదడాసి జైపాల్, మట్టా చంటి తదితరులు పాల్గున్నారు

# ఎక్సైజ్ శాఖ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు 6 మద్యం సీసాల స్వాధీనం




పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చ్ 23: తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆదివారం నిర్వహించిన దాడులలో పెనుగొండ మండలం తామరాడ గ్రామానికి చెందిన గుబ్బల జ్ఞానేశ్వర్రావు (50)అనే వ్యక్తిని బెల్ట్ షాపు నిర్వహిస్తున్న కారణంగా అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐ ఆర్.మధుబాబు ,హెడ్ కానిస్టేబుల్ ఎట్క.శ్రీమన్నారాయణ మరియు కానిస్టేబుల్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు.

# హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన




కొల్లిపర పలనాడు జ్యోతి: కొల్లిపరలో హై లెవెల్ వంతెన నిర్మాణం శంకుస్థాపన చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రి ఎంపీ కేంద్ర కమ్యూనికేషన్, సమాచార సహాయ శాఖమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహారం పౌర సరఫరాల మరియు వినియోగదారుల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్,గుంటూరు- కృష్ణ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదివారం కొల్లిపర గ్రామంలో 4 కోట్ల19 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కె డబ్ల్యూ కాల్వ మీద హైలెవల్ వంతెన శంకుస్థాపన చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితమే నిధులు మంజూరైన ఇప్పటివరకు ఏం చేస్తున్నారని అధికారులను నిలదీశారు కారణాలు చెప్పి పనిలో జాప్యం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు, అదేవిధంగా మేనెలచివరికల్లా ఈవంతెనను పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వఅధికారులు,కూటమినాయకులు మరియుకార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురంలో లారీ దగ్ధం



అనంతపురం:అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తిమ్మంపల్లి వద్ద జాతీయ రహదారిపై లారీ దగ్ధమైంది.గన్నీ సంచుల లోడుతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న లారీ ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో లారీ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లారీలోఉన్న గన్నీ సంచులన్నీ కాలిపోయినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# వీరేశ్వర స్వామి దర్శించుకున్న మైనింగ్ జెడి





ముమ్మిడివరం పలనాడు జ్యోతి మార్చి 23: ఐ పోలవరం మండలం మురమళ్ల లో ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి శ్రీనివాస్ రావు దంపతులు ఆదివారం శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు ప్రత్యేక దర్శనం అందించారు. తొలుత వీరికి ఆలయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ రాజు ఘనస్వాగతం పలికారు అనంతరం స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించి. వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు.ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. అనంతరం కల్యాణోత్సవం లో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మరియు శాసనసభ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు ప్రజలు





నెల్లూరు( పలనాడు జ్యోతి )మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లానెల్లూరు మాజీ మంత్రి,నెల్లూరు నగర మాజీ శాసనసభ్యులు పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనీల్ కుమార్ యాదవ్ అభిమానులు నడుమ నెల్లూరు నగరం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో దాతలు పాల్గొని రక్తం దానం చేయడం జరిగింది. మరియు కేక్ కట్ చేసి అనీల్ కుమార్ యాదవ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది రాష్ట్ర మాజీ ఆఫ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు మరియు మైనారిటీ నేత ఖలీల్ అహ్మద్ ఇతర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఫినిక్స్ ఫౌండేషన్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం






తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి 23, మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో ఫినిక్స్ ఫౌండేషన్ మరియు శంకర్ కంటే ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మరియు కూటమి కార్యకర్తలు, కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు వెంకయ్య నాయుడు, కార్యదర్శి పెరికలరాంబాబు, పాల్గొన్నారు.

# గొప్ప సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



నెల్లూరు (పలనాడు జ్యోతి ) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విశాలమైన మనసు గల గొప్ప సేవాతత్పరుడు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు. 150 మంది దివ్యాంగులకు మీ పేరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్స్ అందించడం ఆత్మకూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించారు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 60 లక్షలు విలువచేసే 150 ఎలక్ట్రిక్ మోటార్ ట్రై సైకిళ్లు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పంపిణీ చేశారు. దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ట్రై సైకిళ్లు అందజేశారు 40వేలు రూపాయలు విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను ఉచితంగా అందజేయడం పట్ల తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ నేతలకు దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు చాలామంది వికలాంగులు తన వద్దకు వచ్చి గ్రామాలకు వాటర్ ప్లాంట్స్ ఇస్తున్నారు కదా, అదేవిధంగా తమకు కూడా ట్రై సైకిళ్లు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ చెప్పారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చెప్పినట్లు ఎంపీ చెప్పారు. ఇప్పటికే కోవూరులో 250, ఉదయగిరిలో 150,కందుకూరులో 150, ఆత్మకూరులో 150 ట్రై సైకిళ్లు అందించామని, త్వరలోనే మిగిలిన మూడు నియోజకవర్గాల్లో కూడా అందిస్తామని ఎంపీ చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో స్థానిక శాసనసభ్యులు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా నిర్వహించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ట్రై సైకిళ్లు అందుకున్న ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి పలకరించినపుడు ఆనందం మధురానుభూతిగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలనే ఆలోచన, సంకల్పం కలుగుతుందని చెప్పారు. దివ్యాంగులందరూ ఈ ట్రై సైకిల్స్ ను సద్వినియోగం చేసుకొని ఆత్మస్థైర్యంతో జీవించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు చరిత్రలో సరికొత్త సువర్ణ అధ్యాయానికి వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారని చెప్పారు. పండగ వాతావరణం లో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం ఆత్మకూరు పట్టణంలో అరుదైన విశేషంగా మంత్రి చెప్పారు. ఎంతోమంది పెద్ద పెద్ద వ్యాపారస్తులు ఉన్నప్పటికీ విశాలమైన ఆలోచన దృక్పథం, సేవా స్ఫూర్తి గల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా ఉండడం జిల్లా ప్రజల అదృష్టంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఔదార్యం ముందు దివ్యాంగులు తమ బాధలు కూడా మర్చిపోయారని, ఆనందంగా ట్రై సైకిల్ అందుకొని సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఆత్మకూరులో 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్ అందించారని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి ట్రై సైకిల్ అందని వారుంటే వారికి కూడా అందించాలని ఎంపీ గారు వారి సిబ్బందికి సూచించినట్లు మంత్రి ఆనం పేర్కొన్నారు. గొప్ప మనసుతో మంచి కార్యక్రమాలకు నాంది పలుకుతున్న ఎంపీ వేమిరెడ్డి గారికి ఆత్మకూరు జిల్లా ప్రజానీకం తరపున మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస కల్యాణం కు తరలిరండి తటవర్తి రమేష్



కావలి పలనాడు జ్యోతి మార్చి 23 మార్చి24వ తేదీ కావలి పట్టణానికి పెనుకొండ క్షేత్రం పీఠాధిపతి బాలస్వామిజీ వస్తున్నట్లు కావలిమండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్ తెలియజేశారు లిఈ సందర్భంగా ఆదివారంనాడు ఎస్బిఐ బ్యాంక్ వద్ద ఉన్న కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులతో కలిసి తటవర్తి రమేష్ సమావేశం నిర్వహించారు. తటవర్తి రమేష్ మాట్లాడుతూ బాలస్వామీజీ ముందుగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానానికి విచ్చేస్తున్నట్లు చెప్పారు.ఆయనకి ఆర్యవైశ్య నేతలుఅందరూ కలిసి ఘనంగాస్వాగత ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.తదుపరి సాయంత్రం5గం//లకు బృందావనం కాలనీకళ్యాణ మండపంలో శ్రీ శ్రీనివాస కళ్యాణం జరుగుతున్నట్లు చెప్పారు.బాలస్వామీజీ సమక్షంలో ఈ కళ్యాణం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేషు ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవం జరుగుతున్నట్లు సెక్రెటరీ రామకృష్ణ చెప్పారు.కావలి పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవానికి తరలిరావాలని ,స్వామి కృపకు పాత్రులు కాగలరు ఆయన కోరారు.

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
సోమవారం.24.03.2025

# శభాష్ కొవ్వూరు రూరల్ ఎస్ ఐ.




కొవ్వూరు, పలనాడు జ్యోతి ప్రతినిధి  రాజమండ్రి రూరల్ లో జరిగిన డబుల్ మర్డర్ కేసులో నిందితుడు పరారౌరవుతున్న సమయంలో ముళ్ళ కంచెలలో పరిగెడుతూ నిందితుడిని అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో నిందితుడి నుంచి ప్రతిఘటన ఎదురైంది. స్వల్పగాయాలైనప్పటికీ కర్తవ్య నిర్వహణలో ధైర్యసాహసాలు చూపించి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్న కొవ్వూరు రూరల్ ఎస్ఐ శ్రీహరి.

# జ్వాలించే నిప్పుకణిన భగత్ సింగ్



కావలి( పలనాడు జ్యోతి ) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి పట్టణంలో దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం ప్రాణాన్ని తృణ ప్రాయంగా అర్పించిన విప్లవ యువకిషోరం భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా కావలి పట్ఠణం జనతా పేటలో అదివారం భగత్ సింగ్ విగ్రహానికి ఫ్లులమాల వేసి నివాళులర్పించిన ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు సిపిఐ కావలి పట్టణ సహయ కార్యదర్శి పి బోస్ ...దేశంలో దోపిడి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ మతోన్మాదని వ్యతిరేఖించిన భగత్ రాజు సుఖ దేవ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో యువతను మెల్కొలిపి  పోరాటానికి సిద్దం చేసిన  భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండ చిరు ప్రాయంలో భారతీయుల బానిస సంకెళ్లు తెంచటం కోసం ఊరితాడును ముద్దుడాడు భగత్ సింగ్ కుల మతాలకు అతీతంగా ధనిక పేద తారతమ్యాలు లేని అవినీతి రహిత సమా సమాజ స్థాపనకు కలలు కన్నారన్నారు  దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని నేటి యువత మత్తు అన్ లైన్ బెట్టింగ్  చేడు మార్గాల బాటపడుతున్నరని ధ్జురంగా ఉండాలన్నారు భగత్ సింగ్ జీవితం దేశ యువతకు స్పూర్తిదాయకమని మహానీయుని త్యాగాలను నేటి సమాజనికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనిని భగత్ సింగ్ జాతీయ ఉద్యోగ గ్యారేంటి చట్టాన్ని రుపోందించాలని భగత్ సింగ్‌ను  అదర్శంగా తీసుకొని యువత మతోన్మాద శక్తులను వ్యతిరేకించాలన్నారు.

# వైభవంగా శ్రీ పెద్దింట్లమ్మ జాతర మహెూత్సవాలు





అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 23 :సఖినేటిపల్లి మండలం  కేశవదాసు పాలెం గ్రామం మెండుపాలెం నందు వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ  అమ్మవారి జాతర మహెూత్సవవాలు అత్యంత వైభవముగా నిర్వహించుట జరుగుచున్నది. ఆదివారం సందర్భముగా  సుమారు 25,000 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించి, మొక్కులు తీర్చుకొని  తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తూ ,క్యూలైన్స్ , మంచినీటి సదుపాయం మరియు  చలువ పందిర్లు  ఏర్పాటు చేసియున్నారు. పోలీసు శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ భక్తులకు త్వరిగతిన దర్శనం జరుగువిధముగా విశేష సేవలందించారు. ఈ సందర్భముగా భక్తుల సౌకర్యార్థము కేశవదాసుపాలెం వాస్తవ్యులు శ్రీ యెనుమల బంగారురాజుగారు  ఉచితముగా వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించారు. విశాఖపట్నం నకు చెందిన దొంకాడ సుందరరావు వారి కుటుంబ సభ్యులు రూ. 10,000/- లు విరాళముగా అందించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా నిర్వహించుటలో  శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, అంతర్వేది సిబ్బంది , డిప్యూటేషన్ సిబ్బంది మరియు సేవకులు పాల్గొనియున్నారు.

# చాగంటి ని పరామర్శించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి



కావలి( పలనాడు జ్యోతి ) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంకావలి లో గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ సీనియర్ టీడీపీ నాయకులు చాగంటి వెంకటేశ్వర్లు ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనలు పాటిస్తూ త్వరితగతిన కోలుకోవాలని తెలిపారు.

# ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ లకు పాల్పడితే ఖేల్ బంద్

## డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం



కందుకూరు పలనాడు జ్యోతి మార్చి 23:- ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటం.  కందుకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం. గతంలో బెట్టింగులకు పాల్పడిన పాత నేరస్తుల వివరాలను సేకరించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు  డి.ఎస్.పి  తెలిపారు. ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి.  మీ చుట్టుపక్కల ఇండ్లలో గాని, షాపుల్లో గాని లేదా ఏదైనా ప్రదేశంలో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియపరచవలెను లేనియెడల సదరు ఇండ్లు, షాపు లేదా ప్రదేశం యొక్క యజమానిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డయల్ 100/112  కు సమాచారం అందించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం   కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కావలి పట్టణంలోని జండా చెట్టు సెంటర్ వద్ద గల మసీదులో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా వడ్డించారు. ముందుగా మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ నెల 28వ తేదీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముస్లింలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.  ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, ముస్లిం సోదరులు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి   (మార్చ్ 23)పల్నాడు జ్యోతి  ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే  ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని “అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్” వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు అగర్వాల్ సేవాదళ్ శ్రీ బాలాజీ మందిర్ ట్రస్ట్ అన్ని రకాల వైద్య సేవలతో కూడిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ, ఆర్థో,ఈసీజీ ,ఈ ఎన్ టి , పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి తగిన సేవలు అందించాలని సూచించారు.సమాజ శ్రేయస్సులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు కోసం తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, నాయకులు రఘునాథ్ రెడ్డి, పాండు ముదిరాజ్,నరేందర్ బల్లా, అశోక్, రాజు,పురుషోత్తం తివారి, దినేష్ వైద్య సిబ్బంది కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు





కాకినాడ జిల్లా: పలనాడు జ్యోతి: మార్చ్:23, పెద్దాపురం మండలంలో తొలి  తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగారవల్లభ స్వామి దర్శనానికి శనివారం  అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చినట్టు ఆలయ ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం సందర్భంగా  సుమారు  పదిహేను వేలు మంది భక్తులు  దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.  శ్రీ స్వామివారిని  పుష్పాలతో అలంకరణ వైభవంగా  అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,34,930, అన్నదాన విరాళములు ద్వారా రూ. 56,205,  కేశ ఖండన ద్వారా రూ. 5560, తులాభారం ద్వారా రూ. 550,లడ్డు ప్రసాదం 24,915, వెరశి రూ. 3,22,160 ఆదాయం సమకూరినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహోర ప్రసాదం ఉచితంగా పంపిణీ మరియు  సుమారు నాల్గ వేలు మంది భక్తులు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో  ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమా చార్యులు,పెద్దింటి నారాయణాచార్యులు మరియు గ్రామస్తులు సహకారంతో భక్తులకు అన్ని  ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

# తీర ప్రాంత ప్రజలకు తీరనున్న చిరకాల కోరిక

## నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనగానీ సోదరులు



రేపల్లె పలనాడు జ్యోతి: బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ కొమరవోలు గ్రామం నుంచి ప్రజ్ఞం పంచాయతీ చెక్కావారిపాలెం గ్రామంకు వెళ్లేందుకు రేపల్లె మెయిన్ డ్రైన్ పై రూ. 8.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వంతెన, రహదారి నిర్మాణానికి శనివారం మంత్రి అనగాని సోదరులు అనగాని శివప్రసాద్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తీర ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల చిరకాల కోరిక అయిన ఈ వంతెన నిర్మాణం కూటమి ప్రభుత్వంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నెరవేరబోతుందన్నారు. ఈ వంతెన, రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరావు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, టీడీపీ నాయకులు ఎల్లయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పైర్లకు నీటి ఎద్దడి



గుంటూరు  పలనాడు జ్యోతి: పల్నాడు జిల్లాలో పంటలకు నీటి ఎద్దడి మరింత పెరిగింది. 90 రోజులుగా వర్షాలు లేకపోవడం వల్ల నీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. నాగార్జున సాగర్ కాల్వలకు అరకొరగానే నీటి విడుదల కొనసాగుతోంది. అంతేగాక వారాబందీ వల్ల నీటి విడుదల వల్ల చేతికి అందివచ్చే దశలో ఉన్న పంటలకు నీరు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్‌లో గరిష్టనీటి నిల్వ 312 టిఎంసీలు కాగా ప్రస్తుతం 148.55 టిఎంసీల నిల్వ ఉంది. సాగర్‌లో గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా శుక్రవారం సాయంత్రానికి 519.60 అడుగుల వద్ద ఉంది. గత 20 రోజుల్లో నీటి నిల్వలు దాదాపు 20 టిఎంసీలు తగ్గాయి. కుడి, ఎడమ కాల్వలకు కలిపి ప్రస్తుతం నిత్యం 16 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మిర్చి, అపరాల పంటలు కోతలకు సిద్దంగా ఉన్నాయి. మిర్చికి చివరి తడి అవసరం అని రైతులు చెబుతున్నారు. పెరుగుతున్న ఎండల తీవ్రత వల్ల పంటలు బెట్టకొస్తున్నాయి. ప్రధానంగా రబీలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, కంది తదితర పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఉంది. పల్నాడు జిల్లాలో 1.20 ఎకరాలల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. జిల్లాలో 48 వేల ఎకరాల్లో వరి, మరో 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 7 వేల ఎకరాల్లో కంది, పొగాకు 12 వేలు ఎకరాలు, మినుము 5 వేల ఎకరాలు, ఇతర పంటలు 32 వేల ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం పల్నాడు జిల్లాలో మిర్చి, శనగ, మొక్క.జొన్న, జొన్న, వరి, కందితో పాటు వివిధ పంటలకు నీటి అవసరం ఏర్పడింది. సాగర్ ఆయకట్టు పరిధిలో పెదకూరపాడు, గురజాల, వినుకొండ, నరసరావుపేట, చిలకలూరిపేటతో పాటు సత్తెనపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలకు నీటి అవసరం పెరిగింది.

# సంపాదకీయం

## ఇజ్రాయిల్ మారణకాండ

ఒకపక్క కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగానే బుధవారం నాడు గాజాపై ఇజ్రాయిల్ దాడులకు తెగబడడం, వందలమంది ప్రాణాలను బలిగొనటం అత్యంత దుర్మార్గమైన చర్య. కాల్పుల విరమణకు సంబంధించిన రెండో దశ చర్చలు ఈ కాల్పుల మధ్యనే జరుగుతాయంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు హూంకరించటం తీవ్రమైన బరితెగింపు! అమెరికా వత్తాసును చూసుకొని, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ మళ్లీ ఈ మారణకాండకు తెగించింది.

2023 అక్టోబరు ఏడో తేదీన మొదలైన ఇజ్రాయిల్ దాడుల పర్వం అంతకంతకూ తీవ్రమై, జాతిహననమే లక్ష్యంగా సాగింది. 2025 జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం జరిగే సమయానికి దాదాపు 50 వేల ప్రాణాలను బలిగొంది. లక్షా 12 వేల మంది గాయపడ్డానికి కారణమైంది. దాడుల సమయంలో నెతన్యాహు ప్రభుత్వం అన్ని మానవీయ విలువలను, చట్ట నిర్దేశాలను కాలరాసింది. పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించుకుంటూ ప్రజలను గాజా ప్రాంతం వైపు తరుముతూ, అక్కడ కిక్కిరిసిన జనాలపై వైమానిక దాడులకు దిగింది. నివాస ప్రాంతాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, శరణార్థి శిబిరాలు, వివాహ ఊరేగింపులు, సహాయక కేంద్రాలూ ఇలా అన్నింటిపైనా బాంబుల వర్షం కురిపించి, పెద్ద సంఖ్యలో సామాన్యుల ప్రాణాలను పొట్టన పెట్టుకొంది. మృత్యువాత పడ్డ వారిలో మహిళలు, బాలలూ అధిక సంఖ్యలో ఉండటానికి నెతన్యాహు నిరంకుశ నెత్తుటి దాహమే కారణం. ఐక్యరాజ్య సమితి, అనేక దేశాలూ ఈ దుర్మార్గం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసినా, దాడులను నిలిపివేయాలని కోరినా ఇజ్రాయిల్ లక్ష్యపెట్టలేదు.

తాను అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధానికి తెర పడుతుందని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొద్ది రోజులకే తన అసలు రూపం బయట పెట్టుకున్నాడు. పాలస్తీనాను విధ్వంసం చేసిన ఇజ్రాయిల్‌కు వంత పాడడం మొదలు పెట్టాడు. గాజా ప్రాంతాన్ని తాము స్వాధీనం చేసుకుంటామని, అక్కడి ప్రజలు ఇతర దేశాల రక్షణలోకి వెళ్లిపోవాలంటూ చేసిన సూచనను అరబ్ దేశాలు ముక్తకంఠంతో ఖండించాయి. హమాస్‌ను ఉద్దేశించి తాజాగా ట్రంప్ చేసిన హెచ్చరికలు శాంతిని నెలకొలిపే మధ్యవర్తిలా కాక దురాక్రమణదారు బెదిరింపుల్లా ఉన్నాయి. 'మీ దగ్గర ఉన్న బందీలందరినీ వెంటనే వదిలిపెట్టండి. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయం'టూ నెతన్యాహు, ట్రంప్ ఒకే స్వరంతో బెదిరించటం కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా ఉంది. ఇజ్రాయిల్ చెరశాలల్లో ఉన్న వేలాదిమంది పాలస్తీయన్లను విడుదల చేయటం, దానికి ప్రతిగా హమాస్ తన వద్ద ఉన్న బందీలను విడిచిపెట్టటం అనేది ఒప్పందంలో ఒక భాగం. దానికి కొనసాగింపుగా రెండో విడత చర్చలు కూడా జరపాల్సి ఉంది. కానీ, ఇజ్రాయిల్ అందుకు సిద్ధంగా లేదు. పాలస్తీనా భూభాగంలో తన బలగాలను కొనసాగిస్తూ, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ ఒప్పంద కాలంలోనే ఇజ్రాయిల్‌కు అమెరికా రూ.6.38 లక్షల కోట్ల విలువైన బాంబులు, క్షిపణులను విక్రయించే ఒప్పందం కుదిరింది. 20 లక్షల మంది పాలస్తీయన్లకు జోర్డాన్‌లో ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని ఆదేశ రాజును ట్రంప్ ఆదేశించాడు. చెప్పినట్టు చేయకపోతే తమ దేశం నుంచి సహాయం నిలిపివేస్తామని బెదిరించాడు. ఈ విధంగా పశ్చిమాసియాలో నిత్యం అశాంతిని రాజేయటానికి, ఉద్రిక్త పరిస్థితులు కొనటానికి అమెరికా ఆజ్యం పోస్తోంది. తాము చెప్పినట్టు వినాలని, లేకుంటే దాడులనో, సహాయ నిరాకరణనో ఎదుర్కోవల్సి ఉంటుందని నేరుగా బెదిరించటం సమస్యలను మరింత జఠిలం చేస్తోంది.

తాజాగా ఇజ్రాయిల్ కిరాతకమైన వైమానిక దాడులకు దిగటం ద్వారా తాము రెండు విడత చర్చలకు సుముఖంగా లేమని సంకేతాలిచ్చింది. మార్చి 2 నుంచి గాజా ప్రజలకు తాగునీరు, తిండి, మందులు, ఇతర నిత్యావసర వస్తువులు అందకుండా చేసింది. ప్రజలను ఆకలితో, రోగాలతో అల్లాడేలా చేసి, ఆపై దాడులు చేసి, పాలస్తీనాను పూర్తిగా దురాక్రమణ చేయాలనేది నెతన్యాహు అమానుష వ్యూహంగా కనిపిస్తోంది. అమెరికా కనుసన్నల్లో జరుగుతున్న ఈ దారుణ మారణకాండకు నిరసిస్తూ అంతర్జాతీయ సమాజం గొంతెత్తాలి. దాడులను విరమించి, శాశ్వత శాంతి నెలకొనేలా చర్చల ప్రక్రియ ప్రారంభించాలని ఒత్తిడి చేయాలి.

## ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎటువంటి వివక్ష చూపవద్దు



విడవలూరు (పలనాడు జ్యోతి) మార్చి 22 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా వుంటుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ ఆధ్వర్యంలో ధాన్య సేకరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస గిట్టుబాటు ధరగా 19 వేల 720 రూపాయలు అందుతున్నాయా లేదా అని వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద రైతుల నుంచి ధాన్య సేకరణకు మొగ్గు చూపుతున్న అధికారులు చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడం లేదన్న రైతుల ఆవేదనపై స్పందించారు. ధాన్యం సేకరణలో రైతుల పట్ల ఎటువంటి వివక్ష చూపవద్దని అధికారులను ఆదేశించారు ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత గురించి రైతులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో వెంటనే జాయింట్ కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడారు. ఇప్పటికే 32 మిల్లర్లతో ధాన్య సేకరణకు సంబంధించి ఒప్పందం కుదిరి వుందని అవసరమైతే ప్రకాశం, బాపట్ల పరిధిలోని మిల్లర్లను ధాన్య సేకరణ చేసేలా అధికారులు సమాయత్తం చేస్తున్నారన్నారు. రైతులకు న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో చర్చించిన విషయాన్ని రైతులకు వివరించారు. గిట్టుబాటు ధరపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె ఎక్కడైనా అధికారులు సహకరించకపోతే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు టిడిపి నాయకులు చెముకుల కృష్ణ చైతన్య, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి మాతూరు శ్రీనివాసులు రెడ్డి, పొన్నలూరు పురంధర్ రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనసులో మాట

## యుగావతారుడి మౌనం



హెర్ బాబా ఆరాధకులకు జూలై పదవ తేదీ చాలా పవిత్రమైన రోజు. వారందరూ ఆ రోజున మౌనం పాటిస్తారు. "ఇది మెహెర్ బాబా తమకు ఇచ్చిన ఆదేశం" అని చెబుతారు. 1925 జూలై 10న మెహెర్ బాబా మౌన దీక్ష ప్రారంభించారు. అప్పటికి ఆయన వయస్సు ముప్పై సంవత్సరాలు. ఆ రోజుల్లో ఆయన శ్రోతలను సమ్మోహపరిచేలా మాట్లాడేవారు. చక్కని గాత్రం ఆయన సొంతం. 1969 జనవరి 31న... తన భౌతిక శరీరం వదిలిపెట్టే వరకూ... అంటే సుమారు 44 సంవత్సరాలు పైబడి ఆయన మౌనం పాటించారు. మౌనంగానే ఆసేతు హిమాచలం సుమారు 72 వేల కిలో మీటర్లు ప్రయాణించారు. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, చైనా తదితర దేశాలలో 13 సార్లు పర్యటించారు. ఈ పర్యటనలకు ఆయన చేపట్టిన కఠిన మౌనం ఎన్నడూ అవరోధం కాలేదు. ఆధ్యాత్మిక పథంలో ఉన్నవారి కోసం 'భగవద్వచనం', 'సర్వం – శూన్యం' ... ఇలా అనేక ఆధ్యాత్మిక ప్రవచనాలను మౌనంగానే గ్రంథస్తం చేశారు.

మౌనం ఎందుకు...క్షణకాలం నోరు మూసుకొని కూర్చోవడమే చాలా కష్టం. అటువంటిది మెహెర్ బాబా "నాలుగు దశాబ్దాలకు పైగా మౌనంగా ఎలా ఉన్నారు? అసలు ఆయన మౌనం ఎందుకు చేపట్టారు?" అని మహాత్మా గాంధీ నుంచి ఎందరో పెద్దలు, ముఖ్యంగా దేశ విదేశాలలో ఆయనను కలిసిన ఎందరో జర్నలిస్టులు పలు సందర్భాలలో మెహెర్ బాబాను ప్రశ్నించారు. "నేనెప్పుడూ మౌనంగా లేను. నా భక్తుల హృదయాలతో నేను నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాను" అని ఆయన సమాధానమిచ్చారు. ఒక విలేకరి ఇదే ప్రశ్న అడిగినప్పుడు "భగవంతుడు ఎందుకు మాట్లాడడని మీరెప్పుడైనా ప్రశ్నించారా?" అన్నారాయన. "నా మౌనంలోని మాటలు వినపడకపోతే,నా మాటల వల్ల లాభం ఏముంద"న్నారు. మెహెర్ బాబాను తమ ఇలవేల్పుగా ఆరాధించేవారందరూ... బాబాను తలుచుకోగానే తమ సందేహాలన్నిటికీ సంతృప్తికరమైన జవాబు లభిస్తుందంటారు.

ఆఖరి మౌఖిక ఆధ్యాత్మిక ప్రవచనం మెహెర్ బాబా 1925 జూలై తొమ్మిదిన తన సమీపంలో ఉన్న శిష్యులతో చివరిగా మాట్లాడుతూ "మనుషులు తమ మనస్సును సన్మార్గంలో ప్రయాణించేలా నియంత్రించాలి. ఏనాటికైనా ఈ మానవ దేహం అలసి, సొలసి, నశించిపోతుంది. కాబట్టి, ఈ దేహాన్ని సమాజంలో తోటివారికి సహాయపడేలా శాయశక్తులా కృషి చేయాలి" అని సూచించారు. ఆ తరువాత బాబా తన సందేశాలను మౌనంగానే ప్రవచించారు. విశ్వ సందేశం 1958 జూలై 10న... 32వ మౌన వార్షికోత్సవం సందర్భంగా మెహెర్‌బాబా విశ్వమానవాళికి ఒక సందేశం ప్రకటించారు. ఆ రోజున తన ఆరాధకులెవరూ మౌనం పాటించవద్దని ఆదేశించారు. "భగవంతుని సన్నిధికి చేరుకోవాలంటే 'నేను' అనే భావానికి దూరంగా ఉండాలి. 'నేను, నాది, నాకు' అనే మూడిటికి దూరమైన కొద్దీ భగవంతుడికి సన్నిహితులు అవుతారు'' అని తన సందేశంలో పేర్కొన్నారు. "భగవన్మార్గంలో మీరేమీ త్యజించవలసిన పనిలేదు. ఆచరణలో ఇది చెప్పినంత సులువు కాదు. కానీ నేను సూచించే ప్రేమ సందేశాన్ని అనుసరించగలిగితే అంత కష్టం కూడా కాదు" అని స్పష్టం చేశారు. అదే లక్ష్యం కావాలి...''మానవుడి జీవిత లక్ష్యం భగవదైక్యం కావాలి. ఎన్నో సంవత్సరాలు దేవుని కోసం ఎదురు చూసిన కోట్లాది మందిలో... ఏ ఒక్కరో ఆధ్యాత్మిక పరిధిలోకి చేరగలుగుతారు. వారిలో... ఎవరైతే తన కోసం జీవించకుండా, భగవంతుని కోసం తనను సర్వార్పణ చేసుకుంటారో... అలాంటి ఒక్కరు భగవదైక్యం సాధిస్తారు.

కాబట్టి భగవదైక్యం ఎంత కష్టమనేది మీకు అర్థమయ్యే ఉంటుంది. మీ తీరిక సమయంలో నా నామస్మరణను అలవాటు చేసుకోండి. మీ జీవిత లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది" అని మెహెర్ బాబా చెప్పారు. కాగితాలపై కష్టాలు ఒకసారి సమావేశం ముగిసే సమయంలో... మెహెర్ బాబాకు కొంతమంది భక్తులు తమ కష్టసుఖాలు చెప్పుకోవాలని ప్రయత్నించారు. మరికొంతమంది తమ సమస్యలను కాగితం మీద రాసుకొచ్చారు. ఇది గమనించిన మెహెర్ బాబా "మీ బాధలను చెప్పుకోవడానికి నా దగ్గరకు రావలసిన పనిలేదు. నేను భగవతుణ్ణి. సర్వజ్ఞుణ్ణి. మీ గురించి నాకు అన్నీ తెలుసు. అలా తెలియని పక్షంలో మీరు నాకు కాగితాలపై రాసి ఇవ్వడం వల్ల లాభం ఏముంది?" అన్నారు. "నాతో చెప్పుకోవాల్సింది ఏమైనా వుంటే మీ హృదయాంతరాళం నుంచి తెలియజేయండ"న్నారు. తాను అద్భుతాలు, చమత్కారాలు చేయనని పలుసార్లు ఆయన చెప్పారు. అయితే కష్టాలలో ఉన్న వారిని మెహెర్ బాబా పలుమార్లు ఆదుకున్నారని, ఆయన పిలిస్తే పలికే దైవమని, అనుక్షణం తమకు అండగా ఉంటారనీ, ఆయన నామస్మరణ వల్ల అసాధ్యాలు సుసాధ్యమైన సందర్భాలు అనేకం ఉన్నాయనీ ఆయన ఆరాధకులు చెబుతారు.

–మెహెర్ బాబా ప్రేమ సందేశం –ఎప్పుడూ సత్యం మాత్రమే మాట్లాడండి. – ఇతరులను పరోక్షంగా కూడా దూషించ వద్దు. –ఎవరినీ ద్వేషించవద్దు.– ఎవరితోనూ శత్రుత్వం వద్దు

# ఆయుష్

## ఇబ్బందే... కానీ ఆందోళన వద్దు!





క్లినిక్‌లు బంద్. ఆసుపత్రుల్లో సాధారణ సేవలు బంద్!క్లినికల్ లేబరేటరీలు తెరుచుకోవడం లేదు. కావలసిన మందులు దొరకడం లేదు! లాక్‌డౌన్‌తో షుగర్, బీపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థుల పరిస్థితి అగమ్యగోచరమైపోయింది! అయితే ఆందోళన ఆరోగ్యంపై మరింత దుష్ప్రభావం చూపిస్తుంది! తగిన జాగ్రత్తలు పాటిస్తే లాక్‌డౌన్ సమయంలోనూ ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు!

ప్రాణాంతక కరోనా వైరసను కట్టడి చేయడానికి విధించిన లాక్‌డౌన్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల్లో ఆందోళన పెంచుతోంది. మధుమేహం, రక్తపోటు ఉన్నవారిపైనా, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ బాధితులలో వైరస్ వ్యాప్తిచెందే అవకాశాలు ఎక్కువగా ఉండడం అందుకు కారణం.

జీవనశైలిపై ప్రభావం!ఉదయం, సాయంత్రం నడిచే అలవాటు ఉన్న షుగర్, బిపి ఉన్నవారు ప్రస్తుతం వీధుల్లోకి వెళ్ళి నడిచే అవకాశం లేదు. అలాగే ఇంటికే పరిమితం అవడంతో అవసరానికి మించి ఆహారం తీసుకుంటూ ఉంటారు. శరీరానికి స్వల్ప వ్యాయామం కరువవడం, ఆహారం పెరగడం వల్ల శరీరంలోని చక్కెర, రక్తపోటు స్థాయిలు పెరిగే అవకాశం లేకపోలేదు. అలాగే మధుమేహం, రక్తపోటు సంబంధిత మందులకు కూడా కొరత ఏర్పడింది. ఈ పరిస్థితిలో ఏం చేయాలి?

ఈ జాగ్రత్తలు పాటిద్దాం!ఒకటి, రెండు నెలలు ఫరవాలేదు: ఎంతో కాలంగా షుగర్, బీపీలతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకొని, మందులు వాడి ఉంటారు. కాబట్టి ఒకటి రెండు నెలలు పరీక్షలు చేయించుకోకపోయినా అంతగా నష్టం ఉండదు. అనవసరంగా ఆందోళన చెంది, కొత్త సమస్యలు తెచ్చుకోకూడదు.వ్యథకు గురికావద్దు: ప్రస్తుతం నెలవారీ ఆరోగ్య పరీక్షలకు వీలు లేకపోవడం, వ్యాయామం లేకపోవడం, ఆహారమార్పుల వల్ల షుగర్, బీపీ స్థాయులు పెరిగినట్టు అనిపించడం సహజం. కంగారు పడకూడదు. వాటినే కొనసాగించాలి: బీపీ, షుగర్ స్థాయుల గురించి ఎక్కువగా ఆలోచించకుండా ఇదివరకు వాడుతున్న మందులనే కొనసాగించాలి. అవి దొరక్కపోతే అదే కాంబినేషన్ ఉన్న వేరే మందులు వేసుకోవచ్చు. అనుమానాలు పెట్టుకోనవసరం లేదు.తక్కువ ఆహారం ఎక్కువసార్లు: వ్యాయామం లోపించింది కాబట్టి శరీర కనీస అవసరాలకు అవసరమైన క్యాలరీలు ఇచ్చే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. అందుకోసం తక్కువ ఆహారం ఎక్కువసార్లు తీసుకోవాలి. ఇవి తినాలి: జీర్ణక్రియకు ఎక్కువ సమయం తీసుకునే రాగి, జొన్న, సజ్జ, కొర్రలు వంటి చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం మంచిది. షుగర్ బాధితులు పంచదార పూర్తిగా మానేసి బెల్లం, తాటిబెల్లం లాంటివి తీసుకోవచ్చు. పంచదారకు బదులుగా ఉపయోగించే స్టీవియా వాడడం ఇంకా మంచిది. స్వీట్స్ మానేయాలి. నూనెలు బాగా తగ్గించాలి. బీపీ బాధితులు ఉప్పు వాడకాన్ని తగ్గించుకోవాలి. ఇంట్లోనే వ్యాయామం: పగటి సమయంలో ఎక్కువసేపు ఒకే చోట కూర్చోకుండా ఇంట్లోనే అటూ, ఇటూ తిరుగుతూ వ్యాయామం చేయవచ్చు. యోగా, ధ్యానం కూడా చేసుకోవచ్చు.పదే పదే పరీక్షలు వద్దు: చాలామంది ఇంట్లో ఉండే గ్లూకో మీటర్‌తో బ్లడ్‌షుగర్‌ను, డిజిటల్ బిపి ఆపరేటర్‌తో రక్తపోటు స్థాయులనూ పదే పదే చెక్ చేసుకుంటూ ఉంటారు. వచ్చిన ఫలితాలు చూసి ఆందోళన చెందవద్దు. ఒకటి రెండు నెలలు బీపీ, షుగర్ స్థాయిల్లో పెరుగుదల ఉన్నా నష్టం ఏమీ లేదు. కాంప్లికేషన్స్ అంత త్వరగా రావు. సొంత వైద్యం వద్దు: వైద్యుడిని ఫోన్ ద్వారా సంప్రతించి సలహాలు తీసుకోవచ్చు. అత్యవసరం అయితే 108 సేవలను ఉపయోగించుకోండి. ఏదో జరిగిపోతుందన్న భయంతో సొంత వైద్యం చేసుకోకూడదు. లాక్‌డౌన్ ముగిశాక మీ వైద్యుణ్ణి కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకోండి.

## ఇంట్లో ఇలా చేద్దాం!



ఇంట్లో ఇలా చేద్దాం!అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎం 93979 79750కరోనా వైరస్ వ్యాధి (కొవిడ్-19) ఊహించిన దానికన్నా వేగంగా విస్తరిస్తోంది. దీనికి కారణం వస్తువుల ఉపరితలాలపై ఎక్కువ సమయం ఆ వైరస్ జీవించి ఉండడమేనని వైద్యులు అంటున్నారు. అందుకే మనం వ్యక్తిగత శుభ్రతతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి. కనిపించకుండానే...ప్లాస్టిక్ వస్తువులపై కరోనా వైరస్ 72 గంటల పాటు సజీవంగా ఉంటుంది. స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపరితలంపై ఉన్న వైరస్ కణాలు నాలుగు గంటల తరువాత క్షీణిస్తున్నాయి. కానీ 48 గంటల వరకు వైరస్ ఉనికి మాత్రం ఉంటున్నట్లు గుర్తించారు. అట్టపెట్టెలపై కరోనా వైరస్ త్వరగా చనిపోతోంది. అయితే 48 గంటల వరకు పూర్తిగా కనుమరుగు కావడం లేదు. కరోనా వైరస్ ఉన్న ఏ ఉపరితలాన్నైనా ముట్టుకుని, అదే చేతిని ముఖంపై ముట్టుకుంటే వైరస్ సోకే అవకాశం ఉంది. అందుకే సామాజిక దూరం పాటించాలి. ఎక్కువ జనం గుమిగూడే ప్రదేశాలకు వెళ్లకూడదు. చేతులు తరచుగా శుభ్రం చేసుకోవాలి. ముఖంపై చేతులు పెట్టు కోకూడదు. కళ్లు రుద్దడం చేయకూడదు. ఇంట్లో ఇలా చేద్దాం! మనం ఏం చేయాలంటే.. ఇంటిలో ఎక్కువ సార్లు ముట్టుకునే ప్రదేశాలను రోజూ శుభ్రం చేసుకోవాలి. ఇంట్లో వస్తువులను శుభ్రం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. తరువాత గ్లౌజులు ధరించాలి.



## ముర్గ్ దమ్ బిర్యానీ



కావలసినవి: బాస్మతి బియ్యం– ఒక కేజీ, చికెన్ – ఒక కేజీ (లెగ్, చెస్ట్‌పీస్‌లు) ,పెరుగు– 200 గ్రాములు , నిమ్మరసం– మూడు టీ స్పూన్లు ,కారం – 20 గ్రాములు, ధనియాల పొడి– 30 గ్రాములు, అల్లం వెల్లుల్లి పేస్ట్– 100 గ్రాములు, ఉప్పు– 50 గ్రాములు, గరంమసాలా– 20 గ్రాములు, రిఫైన్డ్ ఆయిల్– 100 గ్రాములు, వేగించిన ఉల్లి ముక్కలు (సన్నగా నిలువుగా కోసి.) – 30 గ్రాములు, జీడిపప్పు – కొద్దిగా, కొత్తిమీర తరుగు – 15 గ్రాములు, పుదీనా తరుగు – 15 గ్రాములుబిర్యానీ ఆకులు– ఐదు గ్రాములు, డాల్డా లేదా నెయ్యి – 150 గ్రాములు, నీళ్లు– ఐదు లీటర్లు. ఈ కొలతలతో వండిన బిర్యానీ ఎనిమిది మందికి సరిపోతుంది.

తయారీ: చికెన్‌ను ఒక గిన్నెలో వేసి అందులో నిమ్మరసం, అల్లం వెల్లుల్లి పేస్ట్, గరంమసాలా, వేగించిన ఉల్లి ముక్కలు కొన్ని, పెరుగు, కొత్తిమీర, పుదీనా, ధనియాల పొడి, నూనె వేసి కలపాలి. ఇలా కలిపిన చికెన్‌ని రెండు నుంచి మూడుగంటల పాటు నానబెట్టాలి. ఆ తర్వాత ఒక గిన్నెలో నీళ్లుపోసి, గరంమసాలా పొడి వేయాలి. నీళ్లు ఉడుకు పట్టాక కడిగిపెట్టుకున్న బాస్మతి బియ్యం వేసి సగం ఉడికించాక ఎసరు వంపేయాలి. అన్నివైపులా సమానంగా ఉన్న ఒక గిన్నె తీసుకుని నానబెట్టిన చికెన్‌ను ఒక పొరలా వేయాలి. దానిపైన సగం ఉడికిన బియ్యాన్ని వేయాలి. పైన కొంచెం నెయ్యి వేయాలి. ఈ గిన్నెను ఒక తవాపై ఉంచి సన్నటి మంట మీద 25 నిమిషాల పాటు ఉడికించాలి. ఆ తర్వాత గిన్నె మీద మూత పెట్టి ఆవిరి బయటకు రాకుండా గిన్నెను, మూతను కలిపి మైదాతో మూసేయాలి. మండుతున్న బొగ్గులు మూతమీద వేయాలి. 20 నిమిషాల తర్వాత మూతను తీసి కొత్తిమీర, పుదీనాల తరుగు, జీడిపప్పు, వేగించిన ఉల్లిపాయ ముక్కలతో అలంకరించాలి. ఈ ముర్గ్ దమ్ బిర్యానీని రైతా, మిర్చి కా సలాన్‌తో కలిపి తింటే బాగుంటుంది.

# ఓం అంతర్యామి

## విశ్వాన్ని నడిపేది..



ర్వజగత్తునూ నడిపే సూత్రం ఒక్కటే... అదే ప్రేమ. పరిపూర్ణమైన మనసుతో దేవుణ్ణి ప్రేమించడం మొదటిదైతే, పొరుగువారిని ప్రేమించడం రెండవది. పది ఆజ్ఞల్లో (టెన్ కమాండ్‌మెంట్స్) ఇమిడి ఉన్న సారం ఇదేనని ప్రభువు చెప్పాడు. ఆయన ప్రత్యేకత ఏమిటంటే... ప్రేమించేవారినే కాదు, ద్వేషించేవారిని ప్రేమించడంలోనే ఔన్నత్యం ఉందనీ, అది పాటించాలనీ కూడా బోధించాడు. 'దేవుణ్ణి ప్రేమించే హృదయంతోనే... తోటి మానవుణ్ణి కూడా ప్రేమించాలి' అనే సిద్ధాంతం... పది ఆజ్ఞల్లోని రెండిటి ద్వారా స్పష్టమవుతుంది. ఇంతకూ ప్రేమించడంలో విశేషం ఏమిటి? ప్రేమలోనే సేవించడం కూడా ఉంది. పరిపూర్ణంగా అర్థం చేసుకోవడం ఉంది. చేతనైనంత సాయం చెయ్యడం కూడా ఉంది. ఒకటేమిటి ప్రేమలో అన్నీ దాగి ఉన్నాయి. చెడును దూరం చేసుకొని, మంచిని ప్రేమించమని బైబిల్ చెబుతుంది. అలా చేయడానికి ప్రేమే ప్రాతిపదిక. "మనుషుల భాషల్లో మాట్లాడినా, దేవదూతల భాషల్లో మాట్లాడినా... నాలో కనుక ప్రేమ లేకపోతే.... కేవలం గణగణ మోగే కంచులా మిగిలిపోతానేమో?" అని ఒక లేఖలో పౌలు భక్తుడు అంటాడు. నిజంగా దేవుణ్ణీ, మానవుణ్ణీ ప్రేమించేవాడు... అబద్ధం ఆడాలనుకోడు. సోమరిగా ఉండాలనుకోడు. హింసకు దూరంగా ఉంటాడు. ప్రతి పని చిత్తశుద్ధితో చేయాలనీ, సత్కార్యాలు చేసి చూపించి... దేవుణ్ణి మెప్పించాలనీ అనుకుంటాడు. "దేవుడు ఈ లోకాన్ని ప్రగాఢంగా ప్రేమించాడు కాబట్టి... తన ఏకైక కుమారుడైన ఏసు క్రీస్తును ఇక్కడకు పంపించాడ"ని బైబిల్ చెబుతోంది. ఆ దైవ కుమారుడు వచ్చి... భ్రష్టమైపోతున్న ఈ లోకానికి ఇష్టంగానే (ప్రేమతోనే) సదాచారం నేర్పించాడు. నీ, నా, తన, మన, పండిత, పామరులనే భేదం లేకుండా, రాత్రనకా, పగలనకా, చెట్టనకా, చేమనకా, కొండనకా, కోననకా... ప్రజల చెంతకు వెళ్ళాడు. వారిని సమావేశపరిచాడు. వారి అజ్ఞానం తొలగించాడు. మానవ జన్మ సార్థక్యం కోసం అనేక విషయాలను... కథల ద్వారా చిన్న పిల్లలకు నేర్పించినట్టు... బోధించాడు. లోతైన సూత్రాలను కూడా తేలికైన భాషలో అందించాడు. అంతేకాదు, ఈ లోకం కోసం అనేక నిందలు, విమర్శలు, హింస భరించాడు. మరణ శిక్షను కూడా సంప్రీతిగా స్వీకరించాడు. ప్రేమకు, ప్రేమ సూత్రానికి నిలువెత్తు నిర్వచనంగా, ప్రజల కోసం ప్రాణార్పణం చేసిన రక్షకునిగా, మనో క్లేశ విమోచకునిగా నిలిచాడు

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# వేసవి వ్యాధులు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో

వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నందున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.



అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది. ప్రధానంగా కలుషిత మైన ఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి కాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి

తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి

నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి.

కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి

లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి

బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు

ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు

పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి.

ఆల్కాహాల్, కెఫైన్ తీసుకోవద్దు

కూల్‌డ్రింక్స్ తాగొద్దు.

డాక్టర్ జి.అర్చన మాధురి, ఎంబిబిఎస్, ఎండి డివిఎల్, డెర్మటాలజిస్ట్,
కాస్మోటిక్ కేర్ స్పెషలిస్ట్, విజయవాడ

## త్రిధ అందాల విన్యాసాలు



తెలుగు ప్రేక్షకులకు సూర్య వర్సెస్ సూర్య సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ త్రిధ చౌదరి. తెలుగు లో మొదటి సినిమా తో ఆశించిన స్థాయిలో గుర్తింపును దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అయినా కూడా ఈమెకు ఆఫర్లు వచ్చాయి. బెంగాలి లో కంటిన్యూస్ గా ఆఫర్లు వస్తున్నా కూడా తెలుగు లో నటించాలనే ఆకాంక్ష తో మనసుకు నచ్చింది సినిమా తో మళ్లీ తెలుగు లో ఎంట్రీ ఇచ్చింది. మూడేళ్ల గ్యాప్ తర్వాత మనసుకు నచ్చింది సినిమా తో టాలీవుడ్ లో రీ ఎంట్రీ ఇచ్చిన త్రిధ చౌదరి హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు అప్పటి నుండి చేస్తూనే ఉంది. బెంగాలి.. తమిళ చిత్రాలతో పాటు తెలుగు లో కూడా నటిస్తూ తాజాగా బాలీవుడ్ మోస్ట్ క్రేజీ మూవీ షంషేర సినిమా తో హిందీ సినిమా రంగంలో అడుగు పెట్టేందుకు సిద్ధం అయ్యింది. హీరోయిన్ గా త్రిధ చౌదరి సినిమాలతో స్టార్ గా పాపులారిటీని దక్కించుకోలేక పోయినా కూడా సోషల్ మీడియా పోస్ట్ ల ద్వారా మంచి పాపులారిటీని దక్కించుకుంది.

## చిరులో అది నాకు బాగా నచ్చిందంటున్న రెజీనా!

రెజీనా కసాండ్రా.. తెలుగు తమిళ సినీ ప్రియులకు ఈ ముద్దుగుమ్మ గురించి పరిచయాలు అవసరం లేదు. శివ మనసులో శృతి మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించిన రెజీనా. పిల్లా నువ్వు లేని జీవితం సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ లాంటి చిత్రాల ద్వారా టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ దక్కించుకుంది. మరోవైపు కోలీవుడ్ లోనూ వరుస సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. రీసెంట్ గా ఈ బ్యూటీ అన్యాన్ ట్యుటోరియల్ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను పలకరించింది. ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అయిన ఈ హారర్ థ్రిల్లర్ సిరీస్ కు చక్కటి స్పందన లభిస్తోంది. ఇకపోతే రెజీనా తాజాగా పాపులర్ టీవీ షో ఆలీతో సరదాగా లో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎన్నో ఇంట్రస్టింగ్ విషయాలను సైతం అందరితోనూ షేర్ చేసుకుంది. అయితే ఈ క్రమంలోనే హోస్ట్ ఆలీ ఆచార్య సినిమాలో మెగా స్టార్ చిరంజీవి గారితో కలిసి పని చేయడం ఎలా అనిపించింది..? అని ప్రశ్నించాడు. కొరటాల శివ



దర్శకత్వంలో రూపుదిద్దుకున్న కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రమే ఆచార్య ఇందులో సానా కష్టం అనే స్పెషల్ సాంగ్ లో రెజీనా చిరుతో కలిసి చిందులేసింది. ఈ నేపథ్యంలోనే ఆలీ చిరుతో వర్క్ ఎక్స్పీరియన్స్ గురించి ప్రశ్నించగా.. రెజీనా బదులిస్తూ ఈ వయసులోనూ చిరంజీవి గారు ఏ విషయాన్ని అయినా.. చాలా త్వరగా నేర్చుకుంటారు. అది నాకు బాగా నచ్చింది. ఆ విషయంలో ఆయనను మెచ్చుకోవాల్సిందే. ఆయనతో కలిసి వర్క్ చేయడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఇప్పుడీమె కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. కాగా రెజీనా సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగు తమిళ భాషల్లో నేనే నా అనే చిత్రం చేస్తోంది. తెలుగులో శాకినీ ఢాకినీ అనే మూవీతో పాటు తమిళంలో ఓ మూడు ప్రాజెక్ట్ ను టేకప్ చేసింది. అలాగే మరోవైపు బాలీవుడ్ లో షూర్ వీర్ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. కనిష్క్ వర్మ ఈ సిరీస్ ను రూపొందించారు. ఇటీవల బయటకు వచ్చిన ఈ సిరీస్ ట్రైలర్ మంచి ఆదరణ దక్కించుకుంది. జూలై 15 నుంచి హాట్ స్టార్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది.

## నాని సరైన ప్లానింగ్ తో వెళ్లడం లేదా..?

సూపర్ సీనియర్ హీరోలు - స్టార్ హీరోలను పక్కన పెడితే.. టాలీవుడ్ లో ఐదారుగురు టైర్-2 హీరోలు ఉన్నారు. రెగ్యులర్ గా సినిమాలు చేస్తూ ఏడాది పొడవునా ప్రేక్షకులను అలరించేది వీరి చిత్రాలే. ఈ జాబితాలో నేచురల్ స్టార్ నాని ముందు వరుసలో ఉంటాడని చెప్పాలి. కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నాని.. తనకంటూ ప్రత్యేకంగా మార్కెట్ ను క్రియేట్ చేసుకున్నాడు. త్వరలోనే టైర్-1 హీరోల లీగ్ లో చేరుతాడని అందరూ అనుకున్నారు. కానీ ఇటీవల కాలంలో అతని సినిమాలు - మార్కెట్ ను పరిశీలిస్తే టైర్-2 హీరోగానే ఉండిపోతాడేమో అనే కామెంట్స్ వస్తున్నాయి. 'వి' 'టక్ జగదీశ్' వంటి రెండు సినిమాలను బ్యాక్ టూ బ్యాక్ డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేసిన నాని.. 'శ్యామ్ సింగరాయ్' మరియు 'అంటే సుందరానికి' చిత్రాలను థియేట్రికల్ రిలీజ్ చేశారు. అయితే థియేట్రికల్ విడుదలైన రెండు చిత్రాలు నిరాశ పరిచాయి. హిట్ టాక్ తెచ్చుకొని కూడా వసూళ్ళు రాబట్టలేకపోయాయి. కనీస ఓపెనింగ్స్ కూడా అందుకోకపోవడంతో ఇది నాని మార్కెట్ పై ప్రభావం చూపిస్తుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. పాజిటివ్ టాక్ వచ్చిన సినిమాలు కూడా కలెక్షన్స్ రాబట్టలేకపోయాయంటేనే ప్రెజెంట్ నాని మార్కెట్ ఎలా ఉందో అర్థం



చేసుకోవచ్చని అంటున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం నాని సరైన ప్లానింగ్ తో ముందుకు వెళ్లకపోవడమే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాని వరుస సినిమాలు చేస్తున్నాడు కానీ.. స్టార్ డైరెక్టర్లతో ప్రాజెక్ట్స్ సెట్ చేసుకోవడం లేదు. అంతగా క్రేజ్ లేని దర్శకులతో కొత్తవారితో ఎక్కువగా పని చేస్తున్నాడు. పర్యవసానంగా నాని మినిమమ్ ఓపెనింగ్స్ తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం నటిస్తున్న 'దసరా' మూవీ కూడా డెబ్యూ డైరెక్టర్ తో చేస్తున్నదే.




## ఎల్లోర వంటి అందం ఈమె సొంతం



ఒకప్పుడు హీరోలతో పోల్చితే హీరోయిన్స్ తక్కువ కాలంకు రిటైర్ అయ్యేవారు. రిటైర్ అయిన హీరోయిన్స్ కనీసం కంటికి కనిపించకుండా వెళ్లి పోయేవారు. పెళ్లి చేసుకుని విదేశాల్లో వైవాహిక జీవితాన్ని గడిపేవారు. కాని ఇప్పుడు పరిస్థితి వేరు. హీరోలకు ఏమాత్రం తక్కువ కాకుండా హీరోయిన్స్ కూడా అత్యధిక కాలం పాటు ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు.సోషల్ మీడియా పుణ్యమా అని నాలుగు పదుల వయసులో కూడా స్టార్ లుగా చలామణి అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. అందమైన హీరోయిన్స్ వయసు పెరిగినా కూడా అందం తగ్గకుండా మెయింటెన్ చేస్తూ వర్కౌట్స్ చేస్తూ అద్భుతంగా తమ యొక్క ఫిజిక్ ను మెయింటెన్ చేస్తున్నారు. మలైక అరోరా.. ఈమె గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. దేశ వ్యాప్తంగా మంచి పాపులారిటీని దక్కించుకున్న ఈ అమ్మడు అయిదు పదుల వయసుకు చేరువ అయ్యింది. మరో రెండేళ్లలో అయిదు పదుల సంవత్సరాలను క్రాస్ చేస్తుంది. అయినా కూడా అందం విషయంలో పాతికేళ్ల అమ్మాయిలతో ఈమె పోటీ పడుతోంది. తాజాగా ఇలా ఎల్లోర శిల్పం మాదిరిగా అందాల ఫోజ్ ఇచ్చి అందరిని ఆశ్చర్య పర్చింది. నాలుగు పదుల వయసులో కూడా ఎంతో మంది హీరోయిన్స్ ఇలా అందంగా కనిపించడం మనం చూస్తున్నాం.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)